RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 254 పేజీలు : 8 వెల: రూ : 2 మంగళవారం ,30 - జనవరి 2024

## చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు



సీఎం జగన్‌పై జనంతో పాటు సొంత పార్టీలోనూ తిరుగుబాటు మొదలైందన్నారు టీడీపీ అధినేత చంద్రబాబు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి టీడీపీ మార్క్ అయితే.. అన్నింటిని విధ్వంసం చేయడం వైసీపీ ప్రభుత్వం మార్క్ అని విమర్శించారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని టీడీపీ అధినేత చంద్రబాబు విమర్శించారు. రాజమండ్రి సమీపంలోని కాతేరు, గుంటూరు జిల్లా పొన్నూరులో జరిగిన రా కదలిరా సభల్లో పాల్గొన్న చంద్రబాబు.. రాష్ట్ర ప్రజలను కాపాడుకోవాలంటే జనసేన, టీడీపీకి ఓటు వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. వైసీపీ పాలనలో యువతకు ఉద్యోగాలు రాలేదని చంద్రబాబు ఆరోపించారు. టీడీపీ, జనసేన కూటమి అధికారంలోకి రావటం ఖాయమన్న చంద్రబాబు.. ఏటా నాలుగు లక్షలు చొప్పున ఐదేళ్లలో 20లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు.రాష్టంలో వైసీపీ ఖాళీ అవుతోందని.. తాము గేట్లు ఎత్తితే ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు దూసుకొస్తారని చంద్రబాబు అన్నారు. ఎన్నికల ముందే వైసీపీ తుడిచిపెట్టుకుపోతుందని ఆరోపించారు. బీసీలు, దళితులంటే వైసీపీకి చిన్నచూపు అని విమర్శించారు. ఇప్పటివరకు 49 మంది నేతలను బదిలీ చేశారని..ఇందులో 11 మంది దళితులు, నలుగురు బీసీలు ఉన్నారని ఆరోపించారు. ఇక కాతేరు సభలో చంద్రబాబుకు తృటిలో ప్రమాదం తప్పింది. సభ ముగిసిన అనంతరం టీడీపీ అభిమానులు, కార్యకర్తలు ఒక్కసారిగా స్టేజిపైకి రావడంతో తోపులాట జరిగింది. దీంతో చంద్రబాబు ఒకవైపు ఒరిగిపోయారు. వెంటనే అప్రమత్తమైన సెక్యూరిటీ ఆయనను పట్టుకున్నారు. సురక్షితంగా కిందకు తీసుకొచ్చారు.

# వైద్యారోగ్యశాఖపై సీఎం రేవంత్ నజర్..



## అధికారులకు కీలక ఆదేశాలు..

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సచివాలయంలో వైద్య, ఆరోగ్య శాఖపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆరోగ్యశ్రీ సీఈఓ విచలక్ష్మి తోపాటు తదితర ముఖ్య అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వరంగల్, ఎల్బీ నగర్, సనత్ నగర్, అల్వాల్ లో టిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. వైద్యుల కొరత లేకుండా మెడికల్ కాలేజీలను ఆసుపత్రులకు అనుసంధానంగా ఉండేలా చూడాలని అన్నారు. రాష్ట్రంలో మెడికల్, నర్సింగ్, పారా మెడికల్ కాలేజీల్లో ఇంకా ప్రారంభం కాని వాటి వివరాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. కొడంగల్ లో మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేసేందుకు పరిశీలన జరపాలని అధికారులకు సూచించారు.ఆరోగ్యశ్రీకి తెల్ల రేషన్ కార్డు తప్పనిసరి అనే నిబంధన సడలించే అంశాన్ని పరిశీలించాలని సీఎం అధికారులతో చర్చించారు. ఈ నిబంధన కారణంగా ఆరోగ్యశ్రీ కార్డు కోసం తెల్ల రేషన్ కార్డు తీసుకునే వారి సంఖ్య పెరుగుతోందని అన్నారు. మెడికల్ కాలేజీ ఉన్న ప్రతీ చోట నర్సింగ్, ఫీజియోథెరపీ, పారా మెడికల్ కాలేజీలు ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం కామన్ పాలసీని తీసుకురావాలని అధికారులకు తెలిపారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డును ఒక యూనిక్ నంబర్ తో అనుసంధానం చేయాలని సూచించారు. దీంతో అత్యవసర పరిస్థితుల్లో సరైన వైద్యం అందించే వీలుంటుందని అన్నారు. ఈ హెల్త్ ప్రొఫైల్ కార్డుతో ఆరోగ్యశ్రీ ని అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.బీబీనగర్ ఎయిమ్స్ లో పూర్తిస్థాయి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకు రావాలని సీఎం అన్నారు. ఉస్మానియా ఆసుపత్రి విస్తరణలో సమస్యలను అధికారులు సీఎంకు వివరించారు. ఉస్మానియా హెరిటేజ్ భవనానికి సంబంధించి కోర్టులో ఉన్నందున, కోర్టు సూచనల ప్రకారం ఎలా ముందుకు వెళ్లాలో నిర్ణయం తీసుకుందామని సీఎం అన్నారు. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ అమలు తీరు, నిధులకు సంబంధించి సీఎం అధికారులతో చర్చించారు. ప్రతి నెల ప్రభుత్వ ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ బిల్లులు విధిగా విడుదల చేయాలని అన్నారు. అలాగే జూనియర్ డాక్టర్స్ , ఆశ వర్కర్స్, స్టాఫ్ నర్సుల జీతాలు ప్రతి నెల క్రమం తప్పకుండా అందించేలా చూడాలన్నారు. 108,102 సేవల పనితీరును ముఖ్యమంత్రి అరా తీశారు, మెరుగైన సేవలు అందించేలా చూడాలని సీఎం ఆదేశించారు.

## రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదల




రాజ్యసభ స్థానాలకు ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసింది. మొత్తం 15 రాష్ట్రాలకు చెందిన 56 మంది సభ్యుల ఎంపికకు షెడ్యూల్ ఖరారు చేసింది. ఫిబ్రవరి 8న రాజ్యసభ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కానుంది.ఫిబ్రవరి 15వ తేదీన నామినేషన్లకు దాఖలు చేయాల్సి ఉంటుంది. నామినేషన్ల పరిశీలనకు ఫిబ్రవరి 16వ తేదీగా నిర్ణయించారు. ఫిబ్రవరి 27న పోలింగ్ జరగనుంది. అదే రోజు సాయంత్రం 5 గంటలకు కౌంటింగ్ జరగనుంది. తెలంగాణలో మూడు, ఏపీలో మూడు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.

# ఎన్నికలకు 'సిద్ధం'పై వైసీపీ సన్నాహక సమావేశం..



వాస్తవ తెలంగాణ న్యూస్ :తిరుపతిలో వైసీపీ సిద్ధం సభ సన్నాహక సమావేశం జరిగింది. వైసీపీ ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు ఈ మీటింగ్‌లో పాల్గొన్నారు. టిక్కెట్ దక్కని కొంతమంది అసంతృప్త ఎమ్మెల్యేలు సమావేశానికి డుమ్మా కొట్టారు. మరోవైపు రానున్న ఎన్నికల్లో రాయలసీమను క్లీన్‌స్వీప్ చేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు మంత్రి పెద్దిరెడ్డి.తిరుపతిలో వైసీపీ సిద్ధం సభ సన్నాహక సమావేశం జరిగింది. వైసీపీ ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు ఈ మీటింగ్‌లో పాల్గొన్నారు. టిక్కెట్ దక్కని కొంతమంది అసంతృప్త ఎమ్మెల్యేలు సమావేశానికి డుమ్మా కొట్టారు. మరోవైపు రానున్న ఎన్నికల్లో రాయలసీమను క్లీన్‌స్వీప్ చేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు మంత్రి పెద్దిరెడ్డి. ఆంధ్రప్రదేశ్‌లో అధికార %హా=జూ% ఎన్నికలకు సిద్ధమవుతోంది. అందులో భాగంగానే సిద్ధం పేరుతో భారీ బహిరంగ సభలను నిర్వహిస్తోంది. మొన్న ఉత్తరాంధ్రలోని భీమిలిలో భారీ సభను నిర్వహించి ఎన్నికల శంఖారావాన్ని పూరించింది. ఇక ఫిబ్రవరి 3వ తేదీన అనంతపురంజిల్లాలోనూ సిద్ధం పేరుతో బహిరంగ సభను నిర్వహించేందుకు ప్లాన్ చేస్తోంది. అందులో భాగంగానే ఇవాళ తిరుపతిలో సన్నాహక సభను నిర్వహించారు. ఇందులో రాయలసీమలోని 49 నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు, వైసీపీ ఇన్‌ఛార్జ్‌లు పాల్గొన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో తిరుపతిలో జరిగిన సన్నాహక సమావేశంలో సిద్ధం సభ ఏర్పాట్లపై చర్చించారు. ఎమ్మెల్యేల అభిప్రాయాలు, రాష్ట్రంలోనే ఓ పెద్దసభగా దీన్ని నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నామని మంత్రి పెద్దిరెడ్డి తెలిపారు. ఇంతకుముందు సీమలో ఓడిపోయిన 3 స్థానాల్లోనూ గెలిచేందుకు సమాయత్తం అవుతున్నామన్నారు. తనపై కోనేరు ఆదిమూలం చేసిన వ్యాఖ్యలను ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. తాను అవినీతిపరుడో కాదో.. జిల్లా ప్రజలకు తెలుసన్నారు మంత్రి పెద్దిరెడ్డి.

## యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ఇంటర్వ్యూ తేదీలు ఇవే.




న్యూఢిల్లీ, జనవరి 28: యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సివిల్ సర్వీసెస్ 2023 పోస్టులకు ఇంటర్వ్యూ తేదీలను యూపీఎస్సీ విడుదల చేసింది. ఫేజ్–2 కింద ఈ ఇంటర్వ్యూలను నిర్వహిస్తారు. ఎంపికైన అభ్యర్థులకు ఫిబ్రవరి 19 నుంచి మార్చి 15 వరకు ముఖాముఖి పరీక్షలు నిర్వహిస్తారు. కాగా గతేడాది డిసెంబర్‌లో ఫేజ్–1 జాబితా వెలువడిన సంగతి తెలిసిందే. ఫేజ్ 2 జాబితాలో అభ్యర్థుల రోల్ నంబర్, ఇంటర్వ్యూ తేదీ, సమయం వివరాలను యూపీఎస్సీ వెల్లడించింది. ఇందుకు సంబంధించిన ఇ–సమన్ లెటర్లు త్వరలో వెబ్‌సైట్‌లో పొందుపరచనున్నట్లు కమిషన్ ప్రకటించింది. సెప్టెంబర్ 15వ తేదీ నుంచి 24వ తేదీ వరకు సివిల్స్ మెయిన్స్ పరీక్షలు జరిగాయి. వీటి ఫలితాలు సెంబర్ 8న విడుదలయ్యాయి. మెయిన్స్‌లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు పర్సనాలిటీ టెస్ట్‌కు హాజరు కావాల్సి ఉంటుంది. ప్రిలిమ్స్, మెయిన్స్ రాత పరీక్షలు, ఇంటర్వ్యూ ఆధారంగా ప్రతీ యేట సివిల్ సర్వీసెస్ పోస్టులకు యూపీఎస్సీ అభ్యర్థులను ఎంపిక చేస్తున్న సంగతి తెలిసిందే.తెలంగాణ స్టాఫ్ నర్సుల పోస్టులకు ఎంపికైన వారి తుది జాబితాను రాష్ట్ర వైద్య, ఆరోగ్యసేవల రిక్రూట్‌మెంట్ బోర్డు (%వీనా=దీ%) ఆదివారం (జనవరి 28) ప్రకటించింది. వైద్య, ఆరోగ్యశాఖలో మొత్తం తొమ్మిది విభాగాల్లో 6,956 మంది ఎంపికయ్యారు. ఈ మేరకు స్టాఫ్‌నర్సుల మెరిట్ జాబితాను రిక్రూట్‌మెంట్ బోర్డు ప్రకటించింది. వైద్య విద్య డైరెక్టరేట్ (డీఎంఈ) పరిధిలోని వివిధ ఆసుపత్రులు, గురుకులాల్లో స్టాఫ్‌నర్సు పోస్టుల భర్తీకి దాదాపు 40 వేల మందికి పైగా దరఖాస్తు చేసుకున్న సంగతి తెలిసిందే. వీరందరికీ గత ఏడాది ఆగస్టు 2న రాతపరీక్ష నిర్వహించారు. రిజర్వేషన్, జోన్లవారీగా ఎంపికైన అభ్యర్థుల వివరాలతోపాటు, కటాఫ్ ర్యాంకులు, మార్కుల వివరాలను కూడా బోర్డు వెల్లడించింది.

# కాప్రా డివిజన్ లో కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణితో కలిసి అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




కాప్రా, జనవరి 29 ( వాస్తవ తెలంగాణ ): కాప్రా డివిజన్ లో ఎమ్మెల్యే బి లక్ష్మా రెడ్డి డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి తో కలిసి అంతర్గత సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. సిందూర్ కాలనీ, శ్రీరామ్ నగర్ కాలనీలలో రూ . రెండు కోట్ల వ్యయంతో నిర్మించే అంతర్గత సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణితో కలిసి రానున్న రోజుల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ వర్క్స్, పార్కులు, కమ్యూనిటీ హాల్ పెండింగ్‌లో ఉన్న పనులను చేపడతామని, ప్రజల ఫిర్యాదులపై అవసరమైన సమయంలో స్పందిస్తామని హామీ ఇచ్చారు. అదే సమయంలో జీహెచ్ఎంసీ పనులకు సంబంధించిన సమస్యలను కార్పొరేటర్ పరిశీలించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, కార్పొరేటర్లతో పాటు రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, డివిజన్ కేడర్ పాల్గొన్నారు.

# నెల్లూరు రూరల్లో వైసీపీలోకి ఆగని వలసల జోరు




**అభివృద్ధి ప్రదాత ఎంపీ ఆదాలను పెరుగుతున్న మద్దతు.**
**24వ డివిజన్ నుండి 200 మంది వైస్సార్సీపీలో చేరిక.**

నెల్లూరు(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) : నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి లోకి ఇతర పార్టీల నుండే కాక వివిధ వర్గాల ప్రజలు భారీగా చేరుతున్నారు. రోజురోజుకు నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి నాయకత్వంలో వైఎస్ఆర్సిపి తిరుగులేని శక్తిగా ఎదుగుతుంది. గత వారం రోజులుగా వరుస చేరికలతో ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కార్యాలయం సందడి వాతావరణంతో కలకలాడుతుంది. సోమవారం రూరల్ నియోజకవర్గంలోని 24వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ లో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు రూరల్ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో ఆ డివిజన్ ఇన్చార్జిలో నీళ్ల సునీల్ యాదవ్, ఇసనాక సురేందర్ రెడ్డి, ఉడత మురళీయాదవ్ ల సహకారంతో షేక్ ఖాదర్ బాషా, పిన్ని ప్రసాద్, నగిరిపాటి విజయ్ ల 200 మంది మిత్ర బృందం వైఎస్ఆర్ సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి వైఎస్ఆర్సిపి జెండా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిని ఉద్దేశించి ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధికి ఆకర్షితులై స్వచ్ఛందంగా పార్టీలో చేరేందుకు వచ్చిన వారికి గౌరవప్రదమైన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఏ సమస్య వచ్చినా కూడా తామందరం అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఎంతమంది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అండగా వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా బరిలో ఉన్న తనకు మద్దతు ఇచ్చేందుకు ముందుకు రావడం అభినందనీయమని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు. పార్టీల చేరిన ప్రతి ఒక్కరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని ఎంపీ ఆదాల చెప్పారు. అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వైఎస్సార్సీపీ చేరిన ప్రతి ఒక్కరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని విజయ డైరీ చైర్మన్ కొండ రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 24వ డివిజన్ వైఎస్ఆర్సిపి నాయకులు చిట్టమూరు విష్ణువర్ధన్ రెడ్డి, కాటూరు శ్రీధర్ రెడ్డి, భారతమ్మ, మైథిలమ్మ, గంపా-సునీల్, అరవ గోపి, పీలం అశోక్, గంపా వినోద్, సిహెచ్ సాయి తదితరులతోపాటు నెల్లూరు ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు పాశం శ్రీనివాస్, జిల్లా యూత్ అధ్యక్షులు మంగలపూడి శ్రీకాంత్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని అవమానించినవారిని కఠినంగా శిక్షించాలి

**కాలమిస్ట్ డాక్టర్”.ఎస్.బాబూరావు**

నెల్లూరు( ప్రభాకర్ మేకల//వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) :నిమ్నకులాల ఆత్మబంధువు ,అంటరానితనం అమానుషం అని దాని నిర్మూలనకు కడదాకా పోరాడిన యోధుడు అమరజీవి శ్రీ పొట్టిశ్రీరాములు విగ్రహాన్ని అవమానించిన వారిని కఠినంగా శిక్షించాలని కాలమిస్ట్ డా”.ఎస్.బాబూరావు కోరారు. సోమవారం డా”.ఎస్ బాబురావు జిల్లా కేంద్రమైన నెల్లూరులో పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ కర్నూలు జిల్లా ఆదోని పట్నంలో-అమరాజీవి విగ్రహం పట్ల జరిగిన అపచారం సిగ్గుచేటని ఇటువంటి చర్యలకు పాల్పడే వారు ఎవరైనా వారిని కఠినంగా శిక్షించి మహనీయుల విగ్రహాల ను అవమానపరిచే సంఘటనలు పునఃరావృతం కాకుండా జిల్లా యంత్రాంగం పోలీసు శాఖ కఠినంగా వ్యవహరించాలని డా”.ఎస్.బాబూరావు సూచించారు. మహనీయులను అవమాన పరిచేవారు తమను తామే అవమానపరిచే విషయాన్ని గుర్తెరిగి ప్రవర్తించాలని ఆయన కోరారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పేరులో ఉన్న నెల్లూరు



ను తొలగించి ఇటీవల కొత్త జిల్లాల ఏర్పాటు సందర్భంలో సత్యసాయి జిల్లా,అన్నయ్య జిల్లా ఎం.టి.ఆర్ జిల్లా వై.ఎస్.ఆర్ జిల్లా అని ప్రకటించిన వైసీపీ ప్రభుత్వం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా లోని నెల్లూరును తొలగించి
శ్రీ పొట్టిశ్రీరాములు జిల్లాగా ప్రకటించాలని డా.ఎస్.బాబూరావు ఈ

# ఎస్ఎఫ్ఐ ఉప్పల్ మండల నూతన కమిటీ




ఉప్పల్, జనవరి 29 ( వాస్తవ తెలంగాణ ): ఎస్ఎఫ్ఐ ఉప్పల్ మండల నూతన కమిటి ని ఎన్నుకున్నారు. ఉప్పల్ మండల నూతన గౌరవ అధ్యక్షులుగా కేతావత్ అనుదీప్ నాయక్, అధ్యక్షులుగా మణికంఠ, కార్యదర్శి గా అవినాష్ , ఉపాధ్యక్షులుగా జి.రాజేష్,శివ, జె.శ్రీమన్, సహాయ కార్యదర్శి బండారి సాయి చరణ్,బొడ్డుపల్లి శ్రీధర్ బాణావత్ సాయి, చరణ్ నాయక్, కమిటీ సభ్యులుగా సాయిరాం,అంజి,రాకేష్, చరణ్ వర్షిత్ యాదవ్,గోవర్ధన్,కళ్యాణ్ రామ్,పవన్ సాయి చరణ్,అజయ్ లు ఎన్నికయ్యారు. ఎస్ఎఫ్ఐ ఉప్పల్ నూతన మండల కమిటీ 18 మందితో కమిటీ వేయడం జరిగింది. మండల కార్యదర్శి వర్గ సభ్యులు 6 మందితో ఎన్నుకోవడం జరిగింది. ఎస్ఎఫ్ఐ ఉప్పల్ నూతన కమిటీ కి ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ నుంచి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్, ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి తీగల

# పద్మశ్రీ అవార్డు గ్రహీత కేతావత్ సోమ్ లాల్ నాయక్ కు సన్మానించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి

ఉప్పల్, జనవరి 29 ( వాస్తవ తెలంగాణ ): హబ్సిగూడ లో



నివాసముంటున్న పద్మశ్రీ అవార్డు గ్రహిత కేతావత్ సోమ్ లాల్ నాయక్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి సోమవారం వారి ఇంటికి వెళ్లి సన్మానించారు. తాజాగా పద్మ పురస్కారాలలో సాహిత్య రంగాలలో ఈయనకు పద్మశ్రీ దక్కింది. హిందువుల పవిత్ర గంథం భగవత్ గీతను బంజారా భాషలోకి అనువదించటంతో ఈ పురస్కారం దక్కింది. 16 నెలల పాటు కృషి చేసి భగవత్ గీత లోని 701శ్లోకాలను ను బంజారా బాషా లోకి అనువదించారు. ఎస్ బి



ఐ బ్యాంక్ లో ఉద్యోగం చేస్తూ పదవి విరమణ చేసిన ఈయన బంజార జాగృతి జాతి కోసం 250 కి పైగా పాటలు రాశారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి ,డాక్టర్ బి.వి. చారి ,కాలేరు జై నవీన్ ,లింగా నాయక్ ,రవి నాయక్ ,కైలాష్ పతి గౌడ్ ,సంపత్ తిప్పని ,సంజయ్ జైన్ ,హరీష్ ,రాధిక తదితరులు పాల్గొన్నారు.

# నాచారంలో రెండు కోట్ల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను కార్పోరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ తో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




నాచారం, జనవరి 29 ( వాస్తవ తెలంగాణ ):నాచారం డివిజన్ లో రెండు కోట్ల రూపాయల వ్యయంతో కొత్తగా వేయనున్న సిమెంటు రోడ్లకు స్థానిక కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ శాంతి సాయిజెన్ శేఖర్ తో కలిసి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి సోమవారం ప్రారంభించారు. నాచారం ప్రధాన రహదారి నుండి సెంటు పీటర్ స్కూల్స్ కుండా ఇంద్రానగర్ కు వెళ్లే దారి శాంతి గార్డెన్స్ వరకు మరియు హెచ్ఎంటి నగర్ వీధి నెంబర్ 3 లలో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులకు కోటి 30 లక్షల రూపాయల పనులను, వార్డు కార్యాలయం నుండి నాచారం బార్డర్ ఎస్సీ ఎస్టీ కమ్యూనిటీ హాల్ వరకు మరియు కళ్ళు కాంపౌండ్ నుండి నాచారం భక్త సమాజం వరకు 70 లక్షల రూపాయల వ్యయంతో కొత్త సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిహెచ్ఎంసి కోఆప్షన్ నెంబర్ విద్యా స్రవంతి, బిఆర్ఎస్ నాయకులు సాయి జన్ శేఖర్, మేకల ముత్యంరెడ్డి, మేడల మల్లికార్జున గౌడ్, మల్లేష్ యాదవ్, అశ్వద్ధామ రెడ్డి, రామకృష్ణ, దాసరి కర్ణ, మంగోల్ శివకుమార్, విటల్ యాదవ్, చంద్రశేఖర్, యాదగిరి, కట్ట బుచ్చన్న గౌడ్, మారయ్య, మక్బూల్, అషూ ,పాండు నాయక్, ప్రీతి రెడ్డి, గుండు రమేష్, స్వామి భూపాల్ రెడ్డి, టేకి రాజశేఖర్, మారయ్య, లక్ష్మణ్, గడ్డం శీను, రమణారెడ్డి ,లడ్డు, శివ, కార్తు, శ్రీను, రామచందర్, జంగం అశోక్ అన్న దానం నర్సింగ్ రావు, రాజేష్ విజయ్ చందర్ భాను, అశోక్ , సీనియర్ సిటిజన్లో సాయిబాబా ప్రేమ్ కుమార్ గౌడ్, సత్యనారాయణ, బిక్షపతి ,పాండుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన సర్వేను నూరు శాతం పూర్తి చేయాలి



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మండలంలో వాలంటీర్లు సచివాలయ సిబ్బంది నిర్వహిస్తున్న కుల గణన సర్వే ను ఈ నెల చివరన నాటికి నూరు శాతం పూర్తి చేయాలని ఈవో పి ఆర్ డి ఎన్ మల్లికార్జున్ తెలిపారు ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వేను పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షిస్తూ త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు ఇప్పటివరకు 89. 87 సర్వే నిర్వహించామన్నారు

# యువత క్రీడారంగంలో రాణించాలి





**-ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి**

నాచారం, జనవరి 29 ( వాస్తవ తెలంగాణ ): యువత క్రీడారంగంలో రాణించాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. క్రీడలతో పాటు సామాజిక సేవా రంగాలలోనూ యువత పాల్గొనాలని సూచించారు. నాచారం డివిజన్ లోని ఎర్రగుంటలో సందీప్ రెడ్డి మెమొరబుల్ ట్రోఫీలో విజేతలకు పరమేశ్వర్ రెడ్డి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సందీప్ రెడ్డి మెమొరబుల్ ట్రోఫీ నిర్వాహకులు రాజేష్, చింటు, కృష్ణ రెడ్డి ,నూతులకంటి రాజు ,మహేష్ యాదవ్ గడ్డ క్రాంతి నెమలి సునీల్ ,మునీర్ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ ఆసరా హామీ సంపూర్ణంగా నెరవేరింది.

**- వైయస్సార్ ఆసరా 4వ విడత నగదు జమ**
**- ఇచ్చిన హామీలను సంపూర్ణంగా నెరవేర్చిన సీఎం**
**- జిల్లాలో నాలుగు విడతల్లో అక్క చెల్లెమ్మలకు రూ. 1074.39 కోట్లు..**
**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి**

నెల్లూరు/తోటపల్లిగూడూరు, జనవరి 29 :(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) :రాష్ట్ర చరిత్రలోనే ఇచ్చిన మాటకు కట్టుబడి వైయస్సార్ ఆసరా రుణమాఫీ నగదును నాలుగు విడతలు విజయవంతంగా విడుదల చేసి, మహిళలకు ఇచ్చిన ప్రధాన హామీని సంపూర్ణంగా నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామాత్యులు శ్రీ కాకాణి గోవర్ధన రెడ్డి పేర్కొన్నారు.సోమవారం





ఉదయం తోటపల్లిగూడూరు ఎంపీడీవో కార్యాలయంలో వైయస్సార్ నాలుగో విడత నగదు పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ 2019 ఏప్రిల్ 11 నాటికి 7.98 లక్షల మహిళా సంఘాలలోని 78.94 లక్షల అక్క చెల్లెమ్మలు చెల్లించాల్సిన 25,571 కోట్ల రుణ మొత్తాన్ని నాలుగు విడతల్లో చెల్లిస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి, చెప్పిన మాట ప్రకారం నాలుగు విడతలు నిధులు విడుదల చేసి మాట నిలబెట్టుకున్నారని మంత్రి చెప్పారు. ఈ మేరకు జిల్లాలో నాలుగవ విడత వైయస్సార్ ఆసరా నగదును 329846 మంది పొదుపు సభ్యులకు రూ. 270.54 కోట్లను సీఎం విడుదల చేసినట్లు చెప్పారు. ఇప్పటివరకు జిల్లాలో నాలుగు విడతల్లో 34443 పొదుపు సంఘాల్లోని 329846 మంది మహిళలకు 1074.39 కోట్లను జమ చేసినట్లు చెప్పారు. సర్వేపల్లి నియోజక వర్గం లో 4,063 గ్రూపులకు 122.37 కోట్లు జమ చేసామని మంత్రి కాకాణి వివరించారు.తోటపల్లి గూడూరు మండలానికి సంబంధించి నాలుగో విడత వైయస్సార్ ఆసరా ద్వారా 7521మంది అక్క చెల్లెమ్మలకు రూ. 6.09 కోట్లు జమ చేసినట్లు చెప్పారు.ప్రతి కుటుంబం వద్దకు వాలంటీర్లు వచ్చి వారికి ఏ పథకాలు వర్తిస్తాయో తెలియచెప్పి, వాటిని వారి ఖాతాల్లో నేరుగా జమ చేసే విధంగా చర్యలు చేపట్టామన్నారు. అదేవిధంగా పెన్షన్లను ఇచ్చిన మాట ప్రకారం 3,000 రూపాయలకు



పెంచి అందిస్తున్నామన్నారు. జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, మత్స్యకార భరోసా, వైయస్సార్ చేయూత వంటి మరెన్నో పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ వై.యస్. జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. సర్వేపల్లి నియోజకవర్గంలో మట్టి రోడ్డు లేకుండా సిమెంట్ రోడ్లను, సైడ్ కాలువలను నిర్మించామని తెలిపారు. త్రాగునీటికి, సాగునీటికి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లను చేశామన్నారు. సర్వేపల్లి నియోజకవర్గం అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తూ అందరికీ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడంలో తన వంతు కృషి చేస్తానని మంత్రి హామీనిచ్చారు. చివరిగా పొదుపు గ్రూపులకు రూ. 3.20 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలను, రూ. 4.55 కోట్ల స్త్రీ నిధి రుణ చెక్కులను మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పి డి సాంబశివారెడ్డి, , ఎంపీడీవో , ఎంపీపీ ఉప్పల స్వర్ణలత, జడ్పిటిసి శేషమ్మ, స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు వైయస్సార్ ఆసరా లబ్ధిదారులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఉదయగిరి లో మద్యం విక్రేత అరెస్ట్



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మండల పరిధిలోని తిరుమలపురంలో మద్యం విక్రతను అరెస్టు చేసినట్లు ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి తెలిపారు మద్దిశెట్టి వెంకటేశ్వర్లు అనే వ్యక్తి కిరాణా షాపు నిర్వహిస్తున్నారు అందులో అక్రమంగా మద్యం విక్రయాలు చేస్తున్నట్లు రాబడిన సమాచారం మేరకు పోలీసులు దాడులు చేశారు అతని నుంచి 11 మద్యం బాటిళ్లు స్వాధీనం

# రామ మందిర కమిటీ ఆధ్వర్యంలో బహుమతుల ప్రధానం

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి అయోధ్య రామ మందిరం కమిటీ ఆధ్వర్యంలో పలువురికి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమం స్థానిక శివాలయ ఆవరణంలో జరిగింది జనవరి 22 నా అయోధ్యలో బాల రాముడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి మద్దతుగా ఉదయగిరిలో జరిగిన కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు శ్రీరామ భక్తులకు బలరాముడి ఫోటో ఫ్రేమ్ తో పాటు స్వీట్లు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో మహిళలు ఎక్కువగా వారికి బహుమతులు అందజేశారు



# రేపు తిరుమలపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామ సచివాలయ పరిధిలోని గుడి నర్వ గ్రామంలో మంగళవారం రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో డి ఈశ్వరమ్మ తెలిపారు సురక్ష వైద్య శిబిరంలో వైద్య నిపుణులు పాల్గొని శిబిరానికి వచ్చే రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందిస్తామన్నారు



# అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి భూ పంపిణీ

**ఎమ్మెల్యే మేకపాటి రెవెన్యూ అధికారులతో సమావేశం**

నెల్లూరు(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) :రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంకల్పం మేరకు ఆత్మకూరు నియోజకవర్గంలో అర్హత కలిగిన ప్రత ఒక్కరికి అసైన్ మెంట్ ద్వారా భూపంపిణీ జరిగే విధంగా తహశీల్దార్లు చర్యలు తీసుకోవాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. సోమవారం ఆత్మకూరు ఆర్డీఓ కార్యాలయంలో అసిస్టెంట్ కలెక్టర్ సంజనా సిన్హా, ఆర్డీఓ కురబ మధులతలతో కలసి ఆత్మకూరు నియోజకవర్గంలోని మండలాల తహశీల్దార్లు, వైఎస్సార్సీపీ రెవెన్యూ సమన్వయకమిటి కన్వీనర్లతో ఆయన ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి మండలాల వారీగా అర్హత కలిగిన భూమి లేని వారి జాబితాలను తహశీల్దార్లు సిద్ధం చేసిన వాటిని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలో ఏ ఒక్క అనర్హుడికి భూ పంపిణీ జరగకూడదని, అర్హుడు అయితే తప్పనిసరిగా భూ పంపిణీ జరగాలన్నారు.తహశీల్దార్లు తాము సిద్ధం చేసిన జాబితాలను పునఃపరిశీలించి మంగళవారం సాయంత్రానికి ఆర్డీఓకు అందచేయాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా



ఆత్మకూరు నియోజకవర్గంలో భూ పంపిణీ చేసే విధంగా చూద్దామని అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నందున అధికారులు పెండింగ్ లో ఉన్న రెవెన్యూ సమస్యలను త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటే ప్రజలకు సౌలభ్యంగా ఉంటుందని, ప్రతి ఒక్కరూ ఆ దిశగా చర్యలు తీసుకోవాలన్నారు.

# వెంగళరావు నగర్ లో ఘనంగా ముగిసిన క్రికెట్ పోటీలు

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మండల పరిధిలోని వెంగళరావు నగర్ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలు నేడు ఫైనల్ కు వచ్చాయి అధ్యంతం ఉత్కంఠ పోరుగా సాగిన ఈ మ్యాచెందినవెంగళరావు నగర్ కు చెందిన నాగార్జున కెప్టెన్ గా వ్యవహరించిన జట్టుకు ప్రథమ బహుమతి దక్కింది రన్నర్ ఆఫ్ బహుమతిని కిషోర్ ఆధ్వర్యంలోని జట్టు దక్కించుకుందని నిర్వాహకులు తెలిపారు మొదటి బహుమతి 25 ,116 లా నగదును టిడిపి నాయకులు కాకర్ల ట్రస్ట్ అధినేత కాకర సురేష్ అందజేశారు రెండవ బహుమతిని ఉదయగిరి బిజెపి నాయకులు ముడమాల రమేష్ రెడ్డి 15, 116 లా నో అందజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలో త్వరలో విద్యార్థులకు ఉచిత ట్యూషన్ క్లాసులు ప్రారంభించినట్లు తెలియజేశారు నియోజకవర్గంలోని ప్రజలకు పిల్లలకు ఏదైనా సమస్యను గానీ సంబంధించిన గాని నాకు తెలియజేస్తే అందుకు తగిన సహాయం అందిస్తామని వారి ఈ సందర్భంగా తెలియజేశారు గండిపాలెం లోని ఎంపీపీ స్కూల్లో ఉన్న మరుగుదొడ్ల రిపేర్ కు



ఆర్థిక సహాయం కావాల్సిందిగా క్రికెట్ నిర్వాహకులు కోరగా రమేష్ రెడ్డి తక్షణమే 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగినది ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు షేక్ రియాజ్ షేక్ బాషా గొల్లపల్లి తిరుపతయ్య గురవయ్య నవీన్ లక్ష్మయ్య రామయ్య సిహెచ్ కిషోర్ రాపల్లి తిరుపతయ్య వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# సంక్షేమ పథకాలతో ఆర్థిక ప్రగతి

**ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి: మర్రిపాడులో వైఎస్సార్ ఆసరా 4వ విడత సంబరాలు.**

మర్రిపాడు(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) :రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి అందచేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబం ఆర్థిక ప్రగతి సాధించిందని, ప్రతిపక్షాలు ఇచ్చిన హామిల్లా కాకుండా ఇచ్చిన ప్రతి హామిని జగనన్న అమలు చేశారని, ప్రజలంతా మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రమైన మర్రిపాడులో వైఎస్సార్ ఆసరా నాల్గవ విడత సంబరాలకు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆసరా వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించి వారితో స్వయంగా



మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందచేసిన సంక్షేమ పథకాలతో తాము దుకాణాలను నిర్వహించుకుంటూ గౌరవ ప్రదంగా ఉన్నామని మహిళలకు ఎమ్మెల్యేకు తెలపడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.సభా ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి, దివంగత పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ తమ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామిలను విస్మరిస్తూ పాలన సాగించిందని, అక్కచెల్లెమ్మలకు రుణమాఫీ చేస్తామని చెప్పి చెయ్యకపోవడంతో అనేక గ్రూపుల మహిళలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. దాదాపుగా 18 శాతం మహిళలు పొదుపు ద్వారా వచ్చే సంక్షేమాన్ని పొందలేకపోయారన్నారు.2019లో పాదయాత్ర సమయంలో



జగనన్న మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం నాలుగు విడతల్లో రు-



ణమాఫీ నగదును అందచేయడం జరిగిందని, ఒక్క మర్రిపాడు మండలంలోనే నాలుగు విడతల్లో రూ.18 కోట్లు వైఎస్సార్ ఆసరా ద్వారా అందచేయడం జరిగిందని వివరించారు. ఇలాంటి మార్పు తీసుకొచ్చినందుకే మహిళలు పొదుపును సద్వినియోగం చేసుకుంటున్నారని అన్నారు.రాష్ట్రంలోనే 2 శాతం మంది మాత్రమే రుణాలు కట్టలేకపోయారని, గతంలో ఇది 18 శాతంగా ఉండేదని, జగనన్న మహిళల ఆర్థికాభివృద్ధి కోసం కృషి చేయడంతో దేశంలోనే మన రాష్ట్ర స్వయం సహాయక బృందాలు మొదటి స్థానంలో నిలిచారన్నారు. ప్రజా సంక్షేమాన్ని, అభివృద్ధిని విస్మరించి రాజధాని పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేసుకుంటూ ఆఖరి సంవత్సరంలో ఇచ్చిన హామిల్లో కొన్నింటిని అమలు చేస్తామంటూ ప్రజల ముందుకు వచ్చిన వారికి సరైన బుద్ధి చెప్పడం జరిగిందని, 2019లో అధికారంలోకి వచ్చిన జగనన్న తొలి ఏడాది నుంచే సంక్షేమం, అభివృద్ధి చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తీసుకొచ్చారని వివరించారు. ఇలాంటి సంక్షేమ ముఖ్యమంత్రిని ప్రజలంతా ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారని, 175కు 175 స్థానాల్లో వైఎ-స్సార్ సీపీ అభ్యర్థుల విజయం సాధించే ప్రజలే ముందుండి ప్రచారం

# మాటల్లో కాదు చేతల్లో చేసి చూపిస్తున్నాం

**ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి**
**కంపసముద్రంకు రూ.18.43 కోట్ల సంక్షేమాభివృద్ధి నిధులు**
**అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మేకపాటి**

మర్రిపాడు(వాస్తవ తెలంగాణ ప్రతినిధి) :ప్రజలకు చేస్తామని చెప్పిన ప్రతి మాటను చేతల్లో చేసి చూపిస్తున్నాం. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో ప్రజా సంక్షేమంతో పాటు గ్రామాలకు అవసరమైన అభివృద్ధిని చేసి ప్రజలకు చూపిస్తున్నామని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు.సోమవారం మర్రిపాడు మండలం కంపసముద్రం గ్రామంలో విజయీభవ యాత్రను ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా విజయీభవ యాత్రలో ఎమ్మెల్యే మేకపాటి ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్



జగన్ మోహన్ రెడ్డి సారధ్యంలో ప్రతి గ్రామంలో శాశ్వత అభివృద్ధిని చేసి చూపిస్తున్నామని పేర్కొన్నారు. ఒక్క కంపసముద్రం సచివాలయం పరిధిలోని రూ.18.43 కోట్ల సంక్షేమాభివృద్ధిని అందించడం జరిగిందని వివరించారు. కంపసముద్రంలో ఇప్పటి వరకు మూడు-సార్లు పర్యటించడం జరిగిందని, ఇక్కడి ప్రజలు ఎక్కువగా రెవెన్యూ సమస్యలను తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని వివరించారు. గ్రామస్తులు తెలిపిన 150 సమస్యల్లో ఇప్పటి వరకు చాలా వరకు పరిష్కరించడం జరిగిందన్నారు. రెవెన్యూ వ్యవస్థలో జగనన్న తెచ్చిన



సంస్కరణలతో పంచాయతీలో 151 మంది రైతులకు చెందిన 184.29 ఎకరాల చుక్కల భూముల సమస్యలు పరిష్కారమైనట్లు వివరించారు అంతేకాక సాధామైనామా కింద 18 మంది రైతులకు, నోషనల్ ఖాతాలు 101 మంది రైతులకు సమస్యలు పరిష్కారమైనట్లు



వివరించారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.6.2 లక్షలను అందచేయడం జరిగిందని అన్నారు. నవరత్నాల పథకాల ద్వారా రూ.18.43 కోట్లు ప్రజలకు అందచేశామని అన్నారు. ఇంకా సిమెంటు రోడ్లు, సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్, మిల్క్ సెంటర్, స్కూల్ ప్రహరీగోడ నిర్మాణాలకు మరో 1.03 కోట్ల వరకు నిధులు అందచేసినట్లు వివరించారు. నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఆత్మకూరు డెవలప్ మెంట్ ఫోరం ద్వారా విద్యార్థులకు రూ.10లక్షల వ్యయంతో స్కూల్ బస్సును సైతం ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే మేకపాటి పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి అవసరమైన పనులన్నింటిని గుర్తించి ప్రత్యేక మెనిఫెస్టోను సిద్దం చేస్తున్నట్లు వివరించారు. ఇప్పటి వరకు చేసిన సంక్షేమాన్ని ప్రజలకు వివరించడమే కాకుండా రాబోయే రోజుల్లో ప్రజల ఆకాంక్షల మేరకు ఏ పనులు చేస్తామో కూడా వివరిస్తున్నామని తెలిపారు.జగనన్న తెచ్చిన వ్యవస్థలపై ప్రతిపక్ష పార్టీలు బురద చల్లేందుకు ప్రయత్నించాయని, వారికి మళ్లీ అధికారం ఇస్తే ఈ వ్యవస్థలన్నింటిని రద్దు చేసి ప్రజలను మళ్లీ ఇబ్బందులకు గురిచేస్తారని అన్నారు. 2014లో అధికారం ఇస్తే ప్రజలను జన్మభూమి కమిటిల పేరుతో ఇబ్బందులకు గురిచేసిన విషయాన్ని గుర్తుంచుకోవాలని, 2019లో మన సంక్షేమ ప్రభుత్వం ఒక్క రూపాయి అవినీతికి తావులేకుంటే అర్హతే ప్రమాణికంగా సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు గుర్తు చేశారు.రానున్న రోజుల్లో ఇలాంటి సంక్షేమాభివృద్ధి కొనసాగించేందుకు ప్రజలంతా మళ్లీ తమ పూర్తి సహకారం అందించాలని, జగనన్న కోరుకున్న విధంగా 175కు 175 స్థానాల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులు విజయం సాధించేలా ఆశీర్వదించాలని కోరారు.ఈ సందర్భంగా కంపసముద్రం గ్రామంలో ప్రజలకు సేవలందించేందుకు నూతనంగా నిర్మించిన రైత-ుభరోసా కేంద్రం, సచివాలయం, మిల్క్ చిల్లింగ్ సెంటర్, గ్రామ పంచాయతీ కార్యాలయం, విలేజ్ హెల్త్ క్లినిక్ తో పాటు అంతర్గత సిమెంటు రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణాలను ఎమ్మెల్యే మేకపాటి ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి ప్రారంభించారు.

# మీ ఇష్టారీతిన వ్యవహరిస్తే ఇంటికి పంపుతా



**సమయానికిరాని ఉద్యోగులపై వేటు తప్పదు**
**పొల్యూషన్ కంట్రోల్ బోర్డులో మంత్రి కొండా సురేఖ ఆకస్మిక తనిఖీలు**
**బయోమెట్రిక్ చెక్ అధికారులు, సిబ్బందిని హెచ్చరించిన మంత్రి**

హైదరాబాద్, జనవరి 29 (వాస్తవ తెలంగాణ) : గత ప్రభుత్వంలో మాదిరిగా నిబంధనలు పాటించకుండా.. మీ ఇష్టారీతిన వ్యవహరిస్తామంటే?? ఊరుకునే ప్రసక్తే లేదు?.. బాధ్యత లేకుండా.. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తామంటే ఇకపై నడవదు?.. సమయానికిరాని ఉద్యోగులపై వేటు తప్పదు. ప్రభుత్వం నుంచి జీతం తీసుకుంటూ.. టైంపాస్ ఉద్యోగం చేస్తామంటే?? ఉపేక్షించబోము. అలాంటి ఆలోచన ఉన్నవారు మారాలి?? కచ్చితంగా మారాల్సిందే కూడా.. లేకపోతే?? ఇకనుంచి పనిచేయనివారిని ఇంటికి సాగనంపుతాం అంటూ మంత్రి కొండ సురేఖ తీవ్రంగా హెచ్చరించారు. ఈ మేరకు తెలంగాణ స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు.. సనత్ నగర్ కార్యాలయంలో సోమవారం అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని ప్రతి సెక్షన్ ను కలియ తిరిగారు. కార్యాలయంలోని ప్రతి ఫైళ్ళను క్షుణ్ణంగా పరిశీలించారు. అధికారుల నుంచి వాటికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. బయోమెట్రిక్ లో నమోదైన వివరాలతో కూడిన హాజరు పట్టికను పరిశీలించారు కార్యాలయంలో ఎంతమంది పనిచేస్తున్నారు, ఎవరెవరు లీవ్ లో ఉన్నారో అగిడి తెలుసుకున్నారు. ముందస్తు సమాచారం లేకుండా గైర్హాజరు కావడం, నిర్ణీత సమయానికి కార్యాలయానికి రాకుండా ఇష్టారీతిన వ్యవహరించే వారిపై కఠిన చర్యలుంటాయని మంత్రి అధికారులు, సిబ్బందిని హెచ్చరించారు. అనంతరం కాలుష్య నివారణ, నియంత్రణకు కాలుష్య నియంత్రణ బోర్డు ఆధ్వర్యంలో చేపడుతున్న పరిశోధనలు, చర్యల పురోగతిని మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది తమ బాధ్యతలను నిర్లక్ష్యం చేయకూడదని, సమర్థవంతంగా విధులను నిర్వహిస్తూ కాలుష్య నియంత్రణకు ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలను విస్తృతంగా అమలుపరచాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్ లో తాను ఎప్పుడు తనిఖీ నిర్వహించిన అధికారులు, సిబ్బంది అన్ని వివరాలతో సిద్ధంగా ఉండాలని మంత్రి సురేఖ సూచించారు.

# విలేఖరి ముసుగులో అక్రమ దందా వ్యక్తిపై కేసు నమోదు

అడ్డగూడూరు (వాస్తవ తెలంగాణ): అడ్డగూడూరు మండల పరిధిలోని మద్యం దుకాణం దారుడుని కొద్ది రోజుల క్రితం అడ్డ గూడూరు కు చెందిన పరమేష్ అనే వ్యక్తి తాను విలేకరినని బెదిరించి అక్రమంగా డబ్బులు వసూలు చేసినట్లు ఆ వ్యక్తిపై దుకాణదారుడు ఫిర్యాదు చేశారు బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు ఇలాంటి వారి పట్ల మండల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఎస్సై తెలియజేశారు

# క్రీడా ప్రాంగణంను ప్రారంభించిన ఎమ్మెల్యే మందుల సామేలు



అడ్డగూడూరు ( వాస్తవ తెలంగాణ): యాదాద్రి భువనగిరి జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం అడ్డగూడూరు మండలం ధర్మారం గ్రామంలో క్రీడా ప్రాంగణాన్ని, సీసీ రోడ్లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య యాదవ్, గ్రామ సర్పంచ్ శీలం జ్యోతి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర భవనాని కి సీసీ రోడ్లు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

గుండాల (వాస్తవ తెలంగాణ )గుండాల మండలం మాసాన్ పల్లి గ్రామంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, మా సా నీ పల్లి గ్రామం అభివృద్ధి కోసం కృషి చేస్తానని అంచలంచెలుగా ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రకాల అభివృద్ధి చేసేందుకు జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ప్రాంతాన్ని అన్ని రకాల అభివృద్ధి చేసి, ప్రతి లబ్దిదారుడికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల కోసం ఎంత కృషి చేస్తున్నారని అన్నారు . గత ప్రభుత్వం అభివృద్ధిని మరిచిపోయారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామాలు అభివృద్ధి జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో, గ్రామ సర్పంచ్ ఏలూరు రామ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండం సంజీవరెడ్డి, ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వీరసరపు యాదగిరి, సింగిల్ విండో చైర్మన్ లింగాల బిక్షం,



సీతారాంపురం ఎంపిటిసి కామెడీ అనిత, మాజీ ఎంపీపీ జాప కృష్ణారెడ్డి ,రావుల హరిత దేవి, వెంకటేశ్వర్లు ,కొండూరు విశాలాక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

# వాట్సాప్ గ్రూప్ ద్వారా ఆర్థిక సహాయం అందజేత

అడ్డగూడూర్ ( వాస్తవ తెలంగాణ): యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల పరిధిలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన నిమ్మల చిన వీరయ్య ప్రమాదవశాత్తు ఇటీవల మరణించగా ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన బాధిత కుటుంబానికి లక్ష్మీదేవికాల్వ యువ సైన్యం వాట్సాప్ గ్రూప్ సభ్యులు అందరూ కలిసి, వీరయ్య కుటుంబానికి 21 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. దామేర్ల వీరయ్య తన వంతు సాయంగా రెండు వేల రూపాయలు అందించారు. అంతేకాకుండా ముందు ముందు ఏ కుటుంబానికి ఏమైనా అవసరాలు ఉంటే వారి గ్రూప్ సభ్యుల ద్వారా ఆర్థిక సాయం అందించి , ఎల్లవేళలా



సహకరిస్తామని తెలిపారు.

# కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పాలకుర్తి,జనవరి28(వాస్తవ తెలంగాణ):జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి విచ్చేసి మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలు అమలులో అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని,లబ్ధిదారులు మధ్య దళారులను ఆశ్రయించి డబ్బులుఇవ్వవద్దన్నారు.ఏదైనా సమస్య ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. మన నియోజకవర్గం పక్క నియోజకవర్గాలకు రోల్ మోడల్ గా ఉండాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు కావస్తున్నా బయట కొంత మంది ఓడిపోయామనే అక్కస్సుతో ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేసస్తున్నారన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేసి తీరుతామన్నారు.అందులో రెండు హామీలు ఇప్పటికే అమలు చేశామన్నారు. అనంతరం 19 మంది కల్యాణ లక్ష్మి, షాదీ




ముబారక్ లబ్ధిదారులకు ₹19,02,204 రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో,ఎంపీపీ నల్లా నాగిరెడ్డి,జెడ్పి కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జలమండలి నూతన మేనేజర్ కి శుభాకాంక్షలు తెలిపిన మేయర్

మేడిపల్లి (వాస్తవ తెలంగాణ): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ జలమండలి హెచ్ ఎం డబ్లు ఎస్ %ఁ% సీవరేజ్ బోర్డ్ నూతన మేనేజర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎన్.తిరుపతి గారికి మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కమీషనర్ ఇస్లావత్ నమ్య, ఏ ఈ బిక్షపతి కలిసి శుభాకాంక్షలు తెలిపి బదిలీపై వెళ్తున్న రమ్య గారిని సన్మానించి వీడ్కోలు పలకడం జరిగింది.



# అమ్మ చారిటబుల్ ట్రస్టు చేయూత



పాలకుర్తి,జనవరి 28(వాస్తవ తెలంగాణ): మండల కేంద్రానికి చెందిన కమ్మగాని సోమక్క అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబసభ్యులను పరామర్శించి 25 కిలోల బియ్యం,నిత్యావసరాలను ట్రస్టు చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జీడి హరీష్ లు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకరించిన బత్తిని దేవేందర్ ట్రస్టు సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మృతురాలి కుటుంబసభ్యులు ట్రస్టు ప్రతినిధులు బత్తిని మల్లేష్ ఏనుగుతల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం కాదు, అది ఓదార్పు సమావేశం

**-నియోజకవర్గం ఇంచార్జి ఝాన్సి రెడ్డి**
**కడియం శ్రీహరిపై మండిపడ్డ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

పాలకుర్తి,జనవరి 28(వాస్తవ తెలంగాణ):పాలకుర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించిన పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి.ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై మండిపడ్డ యశశ్విని రెడ్డి.కడియం శ్రీహరి పాలకుర్తిలో నిన్న జరిగింది ఓదార్పు సమావేశం,అది విస్తృత స్థాయి సమావేశం కాదు.ఓదార్పు సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డిని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని విమర్శించడం సరైనది కాదు.కాంగ్రెస్ పార్టీ జోలికి వస్తే ప్రజలే మీకు బుద్ధి చెప్తారు .బి ఆర్ఎస్ పార్టీ వాళ్లు కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు.మా ప్రభుత్వం వచ్చి పూర్తిగా రెండు రెండు నెలలు నిండకముందే నిందలు వేయడం సరికాదు.10 సంవత్సరాల కాలంలో బి ఆర్ఎస్ పార్టీ చేసింది శూన్యం అందుకే ప్రజలు తమ ఓట్లతోనే బుద్ధి చెప్పారు.10 సంవత్సరాలలో బి ఆర్ఎస్ పార్టీ తెలంగాణను అప్పులకుప్పగా చేసింది.మీటింగ్ లో పాల్గొన్న నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ ,



మండల అధ్యక్షులు గిరాగని కుమార్ , మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్ పాలకుర్తి పట్టణ అధ్యక్షులు కమ్మగాని నాగయ్య గౌడ్ గ్రామ నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహాసభలు విజయవంతం చేయండి: టి పి టి ఎఫ్

**-పోస్టర్లు ఆవిష్కరణ**

పాలకుర్తి,జనవరి 29(వాస్తవ తెలంగాణ): తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహాసభలు ఫిబ్రవరి11,12 రోజులలో నయా బజార్ స్కూల్ గ్రౌండ్, ఖమ్మం జిల్లాలో నిర్వహించడం జరుగుతుంది. ఈ సభలకు అతిథులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,తుమ్మల నాగేశ్వరరావు , వ్యవసాయ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రెవెన్యూ శాఖ మంత్రి , ధనసరి అనసూయ సీతక్క పంచాయతీరాజ్ శాఖ మాత్యులు విచ్చేయనున్నారు. ఇట్టి సభలలో ఆరు సమావేశాలునిర్వహించబడును.మొదటి సమావేశం లో అసమాన సమాజంలో సమానత్వ విద్యా సామర్థ్య సాధ్యాసాధ్యాలపై ప్రొఫెసర్ బుర్ర రమేష్ ఎన్సీఈఆర్టీ భోపాల్ ప్రసంగింస్తారు. రెండవ సమావేశంలో అంతరాలు లేని విద్య ప్రజల హక్కు ప్రభుత్వ బాధ్యత అనే అంశంపై నరసింహారెడ్డి ఎపిటిఎఫ్ పూర్వ అధ్యక్షులు ప్రసంగింస్తారు.మూడవ సమావేశంలో పాసిజం బుద్ధి జీవుల పాత్ర పై ప్రొఫెసర్ సి కాసిం ఉస్మానియా యూనివర్సిటీ,నాలుగవ సమావేశంలో మహిళల స్థితిగతులు కర్తవ్యాలపై చందన చక్రవర్తి హేతువాద రచయిత్రి, ఐదవ సమావేశంలో ప్రభుత్వ విధానాలు ఆర్థిక సంక్షోభంపై ఎన్ వేణుగోపాల్ వీక్షణం ఎడిటర్,ఆరవ సమావేశంలో అంతర్జాతీయ పరిస్థితులు ఫలితాలు ప్రభావాల పై పి ప్రసాద్ ఇప్టు జాతీయ కార్యదర్శి ప్రసంగిస్తారు.ఇట్టి సమావేశాలకు ప్రొఫెసర్ అరగోపాల్, ప్రొఫెసర్ కోదండరాం హాజరై ప్రసంగిస్తారు. బుర్ర వెంకటేశం




విద్యాశాఖ కార్యదర్శి ,ఏ దేవసేన కమిషనర్ పాఠశాల విద్యాసంచారకులు, పీవీ గౌతమ్ ఖమ్మం జిల్లా కలెక్టర్ , సోమశేఖర్ శర్మ జిల్లా విద్యాశాఖాధికారి ఖమ్మం పాల్గొననున్నారు .ఇట్టి సభలకు సంబంధించిన పోస్టర్లు, బ్రోచర్లు మండల విద్యా వనరుల కేంద్రం నందు మండల నోడల్ అధికారి నర్సయ్య చేతి మీదుగా ఆవిష్కరించడం జరిగింది. జిల్లా ఉపాధ్యక్షులు ఈ అశోక్ మాట్లాడుతూ జరుగుతున్న సభలకు ఉపాధ్యాయులు విద్యాభిమానులు అధిక సంఖ్యలో హాజరై సభలను దిగ్విజయం చేయగలరని కోరడం జరిగింది .ఈ కార్యక్రమంలో డి వెంకటేశ్వర్లు. మండల ప్రధాన కార్యదర్శి పి. వెంకట నర్సయ్య, సంఘ నాయకులు ఎస్. శేషగిరిరావు,ఇందిరా, షాహీ సుల్తానా, ఏ. దయాకర్ రెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పాలకుర్తి,జనవరి29(వాస్తవ తెలంగాణ):జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి విచ్చేసి మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలు అమలులో అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని,లబ్ధిదారులు మధ్య దళారులను ఆశ్రయించి డబ్బులుఇవ్వవద్దన్నారు.ఏదైనా సమస్య ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. మన నియోజకవర్గం పక్క నియోజకవర్గాలకు రోల్ మోడల్ గా ఉండాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు కావస్తున్నా బయట కొంత మంది ఓడిపోయామనే అక్కస్సుతో ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస-్తున్నారన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేసి తీరుతామన్నారు.అందులో రెండు హామీలు ఇప్పటికే అమలు చేశామన్నారు. అనంతరం 19 మంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు ₹19,02,204 రూపాయల చెక్కులను



పంపిణీ చేశారు. కార్యక్రమంలో,ఎంపీపీ నల్లా నాగిరెడ్డి,జెడ్పి కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని విధాల గ్రామాన్ని అభివృద్ధి చేస్తా ఎమ్మెల్యే వేముల వీరేశం





రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :రామన్నపేట మండలంలోని నిదాన పల్లి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం 15 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులు, 10 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ అదనపు గదిని, అయిన శంకుస్థాపన చేసి మాట్లాడారు. అనంతరం పాలకవర్గం రెండు రోజులతో ముగియనుందున సర్పంచి తో సహా వార్డు సభ్యులను శాలులతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుత్తా నర్సింహారెడ్డి, సర్పంచ్ నారపాక లక్ష్మణ్ ,జడ్పిటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్,ఎంపీటీసీ గోగు పద్మ సత్తయ్య,ఎంపీడీవో జి జలంధర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు గంగుల వెంకటరాజు రెడ్డి, మందడి ప్రభాకర్ రెడ్డి, సిరిగిరెడ్డి మల్లారెడ్డి, జేల్లా వెంకటేశం, జినుకుల ప్రభాకర్ , కొండ బుచ్చిబాబు గౌడ్ ,రాయిని రమేష్, మందడి ఉదయ్ రెడ్డి, కొండ శేఖర్, చల్ల బుక్షం యాదవ్, కొండ భీమయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చెందిప్ప మరకత శివాలయానికి మంత్రి శ్రీధర్ బాబుని ఆహ్వానించిన దయాకర్ రాజు

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ :రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం లోని చందిప్ప గ్రామంలోని మరకత సోమేశ్వర ఆలయానికి మంత్రి శ్రీధర్ బాబుని ఆహ్వానించిన ఆల్ ఇండియా ప్రచార కమిటీ చైర్మన్ ధూపాటి దయాకర్ రాజు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం రోజు సచివాలయంలో ఐటి అండ్ ఇండస్ట్రియల్ శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబుని వారి చాంబర్లో కలిసి చెందిప్ప మరకత సోమేశ్వర ఆలయానికి ఆహ్వానించగా షెడ్యూల్ చూసుకుని త్వరలో మరకత శివాలయాన్ని దర్శించుకుంటానని తెలంగాణ ఐటి అండ్ ఇండస్ట్రియల్ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు అని ఆలిండియా ప్రచార కమిటీ చైర్మన్ ధూపాటి దయాకర్ రాజు తెలిపారు.



# ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించిన చేవెళ్ల ట్రాఫిక్ సిఐ సైదులు

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ :రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలంలోని మోడల్ స్కూల్ లో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు ఉపాధ్యాయులకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ల ట్రాఫిక్ సిఐ సైదులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ప్రతి ఒక్కరు కూడా 18 సంవత్సరాలు నుండి లైసెన్స్ ఉన్నవాళ్లు మాత్రమే వాహనాలు నడపాలి అలాగే లైసెన్స్ లేని వాళ్ళు కు వాహనాలు ఇవ్వకూడదని విద్యార్థులు ఎవరు కూడా త్రిబుల్ రైడ్ లో వెళ్లారాదని సురక్షితమైన ఆటోలు మాత్రమే ఎక్కాలి మీ పేరేంటి వాహనాన్ని డ్రైవ్ చేస్తున్నప్పుడు తలకు హెల్మెట్ పెట్టుకోవాలని మరియు వెనక కూర్చున్న మీరు కూడా హెల్మెట్ ధరించాలి నగరాల్లో పట్టణాల్లో రోడ్డు దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్ వద్దనే రోడ్డు దాటాలని రాంగ్ రూట్లో ఎట్టి పరిస్థితుల్లో వెళ్ళకూడదు తల్లిదండ్రులు తాగి బండి నడపరాదని సెల్ఫోన్ మాట్లాడుతూ



వాహనాన్ని నడపరాదని వేగంగా హెల్మెట్ లేకుండా బండి నడపడం వల్ల బ్రెయిన్ డెడ్ అయితే బతికి ఉండగానే జీవత్సవంలా అయిపోతారని ట్రాఫిక్ సిఐ సైదులు తెలిపారు.

# సెయింట్ పాల్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వార్షిక దినోత్సవము కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: గోదావరిఖని లోని గాంధీ నగర్ లో సెయింట్ పౌల్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో వార్షిక దినోత్సవము కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండము ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మరియు సెంట్ పౌల్స్ విద్యా సంస్థల అధ్యక్షుడు హెచ్ జి గీవర్గీస్ మార్ ఫిలోక్సనోస్ విచ్చేసిపాఠశాల విద్యార్థులను అభినందించారు అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ వాని వార్షిక నివేదికను చదివి వినిపించారు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ విద్యార్థులందరూ మంచిగా చదివి తల్లి దండ్రులకు అదే విధంగా మీ యొక్క పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని, అదేవిధంగా చదువుతూ తో పాటు ఆటలలో కూడా రాణించాలని తద్వారా మానసిక ఉల్లాసం తో పటు శారీరక దృఢత్వం అలవడుతుందని తెలిపారు మన గోదావరిఖని నుండి చాల మంది విద్యార్థులు జాతీయ ,అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని మీరు కూడా అ విధముగా రాణించాలని సూచించారు.అనంతరం అధ్యక్షుడు జీవర్గీస్ మాట్లాడుతూ తక్కువ ఫీజులు తీసుకొని పిల్లలకు అత్యుత్తమ విద్యను అందిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు అదేవిధంగా విద్యార్థులందరూ మంచిగా చదివి అత్యుత్తమ క్రమ శిక్షణ కలిగిన పౌరులుగా మారాలని తెలియ జేశారు అనంతరం పాఠశాల డైరెక్టర్ శిబిన్ జాన్ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోని




విద్యార్థులందరూ ఆటలపై ద్రుష్టి సారించి తద్వారా జాతీయ అంతర్జాతీయ స్థాయి లో రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమమ-ంలో కార్పొరేటర్లు మహంకాళి స్వామి ,ముస్తఫా,గట్ల రమేష్ మరియు పాఠశాల ప్రిన్సిపాల్ వాని ,ఉపాధ్యాయులు , విద్యార్థులు మరియు అధిక సంఖ్యలో పోషకులు పాల్గొన్నారు.

## చేవెళ్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

(వాస్తవ తెలంగాణ) చేవెళ్ల :75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా చేవెళ్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డి జాతీయ జెండాను ఎగరవేసి జాతీయగీతం ఆలపించారు. ఈ సందర్భంగా చేవెళ్ల సర్పంచ్ మాట్లాడుతూ.స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని వారి ఆశయాలను నెరవేర్చలన్నారు. భారత రాజ్యాంగంలోని విలువలు హక్కుల కోసం పాటుపడాలన్నారు. స్వాతంత్రం తరువాత మన ప్రజల స్వేచ్ఛ హక్కులు రక్షణకు రాజంగాన్ని రచించి అమలుపరుచుకున్న రోజుగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని ,తెలిపారు.ఉపాధ్యాయులు, ఆశా వర్కర్స్, అంగన్వాడి టీచర్స్, మరియు నాయకులు, గ్రామ ప్రజలు



పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు కోఆప్షన్ సభ్యులు యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉపాధ్యాయులు ఆశ వర్కర్స్ అంగన్వాడీ టీచర్స్ మరియు నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి కృతజ్ఞత సభ ఆహ్వానం

**-తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ యాలాల మహేశ్వర్ రెడ్డి**

( వాస్తవ తెలంగాణ) చేవెళ్ల:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి చేవెళ్ల పార్లమెంట్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తరపున చేవెళ్ల లో ఫిబ్రవరి 4 న ఆదివారం జరిగే తెలంగాణ ఉద్యమకారుల కృతజ్ఞత సభకు రావాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ యాలాల మహేశ్వర్ రెడ్డి సోమవారం పరిగి ఎమ్మెల్యే %ు%. రామ్మోహన్ రెడ్డి ని ఆయన నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం పార్లమెంటు ఇంచార్జ్ యాలాల మహేశ్వర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కుమ్మరి రమేష్ ఉద్యమకారుల ఫోరం చేవెళ్ల మండల అద్యక్షులు కరికె మల్లేష్,వికారాబాద్ నియోజకవర్గ ఇంచార్జి పగిద్యాల నర్సింహారెడ్డి చేవెళ్ల మండల



కార్యదర్శి శివగల సత్యానందం చేవెళ్ల నియోజక వర్గ నాయకులు మేడిపల్లి నర్సింలు, బేగరి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# గని ప్రమాదం లో గాయపడి మరణించిన సమ్మిరెడ్డి కి నివాళులు అర్పించిన ఏఐటీయూసీ నాయకులు

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికే 2ఏ ఇంక్లయిన్ లో మైనింగ్ సర్దార్ గా పనిచేస్తున్న సమ్మిరెడ్డి విధి నిర్వహణలో ఈ నెల 22న జరిగిన గని ప్రమాదం లో తీవ్రంగా గాయపడి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కామినేని హాస్పిటల్ కు పంపినప్పటికి అక్కడ సరైన చికిత్స చేయలేదని మళ్ళీ యశోద హాస్పిటల్ కు పంపటం జరిగింది, ఐనప్పటికీ ని తీవ్ర గాయాలపాలైన సమ్మిరెడ్డి ప్రాణాలు కోల్పోవటం అత్యంత విచారకరమని, అతని మరణం పట్ల సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తుందని గుర్తింపు సంఘం ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు. సోమవారం ఉదయం సమ్మిరెడ్డి పార్థీవ దేహాన్ని గోదావరిఖని సింగరేణి ఏరియా హాస్పిటల్ కు తీసుకు రాగా గుర్తింపు సంఘం నాయకులు, కార్యకర్తలు చేరుకుని రావాల్సిన నష్టపరిహారం గురించి, వారసులకు తగిన ఉద్యోగం గురించి అధికారులతో చర్చలు జరిపామని ఆయన తెలిపారు. మైనింగ్ స్టాప్ ఉద్యగులతో పాటు, ఇతర యూనియన్ ల నాయకులు, ముఖ్యంగా ఏఐటియుసి నాయకులు, కార్యకర్తలు సమ్మిరెడ్డి కుటుంబానికి అండగా ధర్నా మూడు గంటల పాటు నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్తింపు సంఘం ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య సింగరేణి సి అండ్ ఎం డి, డైరెక్టర్ ఫా, జనరల్ మేనేజర్ పర్సనల్ లతో ఫోన్



లో చర్చించి సమ్మిరెడ్డి కుమారునికి (బిటెక్) ఫోర్మెన్ ట్రెయినిగా లేదా సర్ఫేస్ జనరల్ మజ్దూర్ ఉద్యోగం ఇచ్చుటకు యాజమాన్యం తో మాట్లాడి అంగీకరింపజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, నాయకులు రంగు శ్రీనివాస్, సంకె అశోక్, ఎస్ వెంకట్ రెడ్డి, మిట్ట శంకర్, పెర్క మహేందర్, సోహేల్, కే.శ్రీనివాస రావు, పర్లపెల్లి రామస్వామి, నాగేందర్, ప్రభుదాస్, ఏ.సురేష్ తదితరులు పాల్గొన్నారు. సమ్మిరెడ్డి పార్థీవ దేహం పై పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు, అనంతరం పార్థీవ దేహాన్ని అతని స్వగ్రామం ఐన వరంగల్ జిల్లా లోని దస్తగిరి పల్లె కు తీసుకెళ్ళారు.

# ఘనంగా దంతెపల్లి రుద్రాన్స్ జన్మదిన వేడుకలు

తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ మండల వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ కుమారుడైన ద%శీ%తేపల్లి రుద్రన్ష్ 2 వ జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు ఎంతో ఘనంగా నిర్వహించారు, రిద్రన్ష్ కు కుటుంబ సభ్యులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించి తినిపించారు , ఈ కార్యక్రమంలో తాతయ్య నారాయణ,నానమ్మ లక్ష్మి, పెద్ద నాన్న నాగరాజు, పెద్దమ్మ లక్షణ(శ్రీలత ),అమ్మమ్మ లు సావిత్రీ, లక్ష్మీ , తాతయ్య సాయిలు, అన్నలు నిశ్చయు , విహాన్స్ , సుదర్శన్, శ్రుతి,




కీర్తన నిచ్చిత, సక్షిత తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు నూలు పురుగుల మాత్రలు పంపిణీ చేయాలి.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్. ప్రతినిధి. టి. మాణిక్యం :సంగారెడ్డి జిల్లాలోని చిన్న పిల్లల్లో నులిపురుగులను నివారించేందుకు ఫిబ్రవరి 12వ తేదీన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో వైద్యశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు కలెక్టర్ గారు మాట్లాడుతూ ఒకటి నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ 100% తప్పనిసరిగా నూలు పురుగుల మాత్రలు వేయించాలని సూచించారు. ఈ సమావేశంలో వైద్యాధికారులు అందరూ పాల్గొన్నారు.



# సింగరేణి కార్మికుడు సర్దార్ సమ్మిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

**ప్రమాదంపై విచారణ జరిపించి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని తీసుకోవాలి ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్**

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: సింగరేణి ఏరియా గోదావరిఖని 2ఏ బొగ్గుగనిలో ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ లో చికిత్స పొందుతు సమ్మిరెడ్డి అనే సర్దార్ మృతి చెందారు. సమ్మిరెడ్డి మృతదేహాన్ని గోదావరిఖని సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించారు ప్రమాదంపై విచారణ జరిపించి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని అలాగే కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం కల్పించాలని రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా సమ్మిరెడ్డి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అధికారుల నిర్లక్ష్యం మూలంగా ప్రమాదం జరిగిందని సమ్మిరెడ్డి కుటుంబాన్ని పూర్తి స్థాయిలో ఆదుకోవాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరిన రాజ్ ఠాకూర్, ఎమ్మెల్యే.సింగరేణి రామగుండం రీజియన్ పరిధిలోని జీడికే 2 ఏ గనిలో ఈనెల 22వ తేదీన ఉదయం జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ లోని హాస్పిటల్ లో ట్రీట్ మెంట్ పొందుతున్న సీనియర్ మైనింగ్ సర్దార్ మందాడి సమ్మిరెడ్డి ఆదివారం రాత్రి మృతి చెందాడు. గనిలోని 15వ డిప్ 9వ లెవెల్ లో ఖాళీ టబ్బులను ఇనుప తాడు సాయంతో గని పైకి పంపుతుండగా టబ్బులకు మధ్య ఉన్న లింకు



తెగిపోయి అవి కిందికి జారిపడ్డాయి. పైనుంచి వేగంగా వచ్చిన టబ్బులు సమ్మిరెడ్డిని ఢీకొట్టాయి. దీంతో అతని పొట్ట, ఛాతి భాగం, తల భాగంలో తీవ్ర గాయాలయ్యాయి. గోదావరిఖని సింగరేణి ఏరియా హాస్పిటల్ లో ప్రాథమిక చికిత్స చేసి మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని కార్పొరేట్ హాస్పిటల్ కు పంపి మెరుగైన చికిత్స అందించినప్పటికీ సమ్మిరెడ్డి ప్రాణం దక్కలేదు. కాగా సమ్మిరెడ్డి గోదావరిఖని శారద నగర్ లోని సింగరేణి క్వార్టర్ లో నివాసం ఉంటుండగా భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. సింగరేణి యా-జమాన్యానికి ఉత్పత్తి పై ఉన్న శ్రద్ధ రక్షణ పై లేదని అధికారుల నిర్లక్ష్యం మూలంగానే ప్రమాదం జరిగిందని ప్రమాదంపై పూర్తి సా-ధయిలో విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు.

## అఖిల ను అభినందిస్తున్న మనోహరాబాద్ గ్రామస్తులు



**నర్సింగ్ ఆఫీసర్ గా సెలెక్ట్ అయిన అఖిల**

మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా మనోహరాబాద్ గ్రామానికి చెందిన వెంకటేశ్ గౌడ్ విజయ దంపతుల కూతురు అఖిల ఆదివారం విడుదలయిన తెలంగాణ స్టేట్ హెల్త్ డిపార్ట్మెంట్ ఫలితాలలో జోన్ 3 ఓపెన్ కేటగిరీ లోనర్సింగ్ ఆఫీసర్ గా నియామకం అయ్యారు.కాగా అఖిల సోదరుడు హైదరాబాద్ మారెడ్ పల్లి లో సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. ఒకె ఇంట్లో రెండు ప్రభుత్వ ఉద్యోగాలు రావడంతో కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. చదువులో ఎప్పుడు ముందుండే అఖిలకు ప్రభుత్వ ఉద్యోగం రావడం పట్ల కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సంగారెడ్డి జిల్లా ప్రజావాణిలో 56 ఫిర్యాదులు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్. అతనిది. టి . మాణిక్యం :సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ వల్లూరు క్రాంతి, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డిఆర్ఓ నగేష్, జిల్లాలలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. మొత్తం 56 మంది తమ సమస్యలను విన్నవించుకున్నారు ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత జిల్లా అధికారులకు కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు. జిల్లాలోని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా ప్రజావాణిలో వచ్చి తమ సమస్యలు విన్నవించుకోవాలని కలెక్టర్ గారు తెలిపారు.

## సంగారెడ్డి పట్టణంలో చెట్లను నరికి రోడ్డుపై వేశారు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్. ప్రతినిధి. టి. మాణిక్యం :సంగారెడ్డి పట్టణంలోని గంజి మైదానం సమీపంలో గుర్తుతెలియని వ్యక్తులు చెట్లను నరికి వేశారు నరికి వేసిన చెట్లను కొమ్మలను రోడ్డుపై పడి వేయడంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. సోమవారం మార్కెట్ కావడంతో కూరగాయలు విక్రయించుకునే వ్యాపారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. చెట్ల కొమ్మలను తొలగించాలని మున్సిపల్ అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూరగాయలను మార్కెట్లోకి తేవడానికి వాహనాలు తప్పకుండా మార్కెట్లోకి వెళ్లాలని కావున మున్సిపల్ అధికారులు పట్టించుకోని పరిష్కరించాలని కోరుచున్నారు.

## తూప్రాన్ మున్సిపల్ అవినీతి చైర్మన్ మాకొద్దు: కౌన్సిలర్ లు

**చైర్మన్ ఒంటెద్దు పోకోడాలతో అవినీతి**

తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీలు రోజురోజుకు రాజకీయాలు రసవత్తరంగా సాగుతున్నాయి , చైర్మన్ పై అధిష్టానంకు ఎన్నిసార్లు మొదలు పెట్టుకున్న పట్టించుకోలేదు మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ తెలిపారు, ఆదివారం రోజున వారు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా తూప్రాన్ మున్సిపల్ కౌన్సిలర్ లు ఏకమై గత నాలుగు సంవత్సరాలుగా ఫిర్యాదులు చేస్తూనే ఉన్నాం, అయినా ఫలితంలేదన్నారు , అందుకే అతనిపై చర్యలు తీసుకోవడానికి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నీ సంప్రదించినట్టు తెలిపారు , తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ అతనికి వత్తాసు పలుకుతున్న కౌన్సిలర్లపై అవినీతికి పాల్పడ్డ పనులపై తూప్రాన్ పాత మున్సిపల్ కార్యాలయం వద్ద బహిరంగ చర్చకు సిద్ధమని తెలిపారు, గత నాలుగు సంవత్సరాలుగా తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ అతని అనుచరులు చేస్తున్న అవినీతి అక్రమాలు పై మాజీ మంత్రి హరీష్ రావు దృష్టికి నాలుగైదు సార్లు తీసుకెళ్తే అతనిని మందలించారు అయినా అతనిలో ఎలాంటి మార్పు రాలేదన్నారు, అందుకే తాము పార్టీలకతీతంగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డిని కలిసి అక్రమ చేసిన అక్రమాలను వివరించినట్టు తెలిపారు, మున్సిపల్ నిధులను తనకు అనుకూలం ఉన్న వారికి ఏకపక్షంగా పెద్ద ఎత్తున నిధులు మళ్లించాడని మున్సిపల్ సంబంధించిన జమాకర్చు వివరాలను కౌన్సిలర్లకు చూపించలేదని



చైర్మన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు, ఒకటవ వార్డులో ఉన్న సిమెంట్ రోడ్డు తొలగించి సిమెంట్ రోడ్డు వేశారని తెలిపారు, మహంకాళి వీధిలో మరికొన్ని ప్రాంతాలలో ఉన్న సిమెంటును తొలగించి సిమెంటు రోడ్డు వేయలేదని అన్నారు మెయిన్ రోడ్డు విస్తరణలో అనేక అవినీతి పనులకు పాల్పడ్డాడని ఇల్లు కోల్పోయిన వారికి అన్యాయం జరిగిన బాధితులకు ఏ ఒక్కరికి న్యాయం చేయలేదని తెలిపారు, చైర్మన్ చేసిన అన్న అవినీతి, అక్రమాలపైనే తమ యుద్ధమని తెలిపారు

## గోదావరి నది తీరాన సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: జాతర గతంలోసోమవారం గోదావరి పుష్కర ఘాట్ వద్ద సమ్మక్క సారలమ్మ జాతర స్థలాన్ని ఆయన సందర్శించారు. గద్దెల వద్ద కొబ్బరి కాయ కొట్టిన అన%శీ%తరం ఏ విభాగాలు ఏఏ పనులు చేయాలో దిశా నిర్దేశం చేశారు అన్ని విభాగాలు సమన్వయం తో పని చేసి సమ్మక్క సారలమ్మ జాతర గతంలో కంటే ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని రామగుండం శాసన సభ్యులు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు ముందుగా జాతర పరిసరాలలో ఓ బి మట్టితో నింపి ఎగుడు దిగుడు లేకుండా సింగరేణి సంస్థ సరి చేయాలని అన్నారు. ఆ త-రువాత వాణిజ్య దుకాణాలు , పోలీస్ కంట్రోల్ రూమ్స్ , వార్ రూ-మ్స్ , మెడికల్ రూమ్ , మీడియా రూమ్ , ఎంట్రీ ఎగ్జిట్ తదితర అన్నింటినీ పొందు పరిచి లే అవుట్ తయారు చేయాలని అన్నారు. లే అవుట్ ప్రకారం క్రమ పద్దతిలో స్టాల్స్ ఏర్పాటు చేయించాలని అన్నారు. రోడ్డు వైపుకు కొట్టుకు పోయిన బోటు ను క్రేన్ సహాయంతో నది వద్దకు చేర్చి ప్రారంబించడానికి సిద్దంగా ఉంచాలని సింగరేణి అధికారులను ఆదేశించారు. జాతర స్థలం వైపు ఉన్న శ్మశాన వాటిక గోడను సింగరేణి సంస్థ ఎత్తు పెంచాలని అప్పటి వరకు తాత్కాలికంగా తడకలు ఏర్పాటు చేయాలని అన్నారు. గోదావరి ఒడ్డు పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. బుట్టలు ఏర్పాటు చేసి ప్లాస్టిక్ ఎప్పటికప్పుడు అందులో వేసేలా అవగాహన కల్పించాలని అన్నారు. అమ్మవార్ల గద్దెలకు కొత్త టైల్స్ వేయడంతో పాటు లోపలి ప్రాంగణమ%శీ%తా తాండూర్ రాయి వేసి నున్నగా చేయించాలని అన్నారు. గోదావరి పుష్కర ఘాట్ వద్ద మెట్లకు నీటికి మధ్య ఉన్న స్థలంలో జారి పడకుండా ఎన్ టి పి సి సంస్థ ఫ్లోరింగ్ చేయించాలని అన్నారు . షెడ్ల ఏర్పాటు ఆర్ ఎఫ్ సి ఎల్ చేయాలని అన్నారు. విద్యుత్ కనెక్షన్స్ గజిబిజిగా అపాయకర స్థితిలో కింద నుండి ఇవ్వవద్దని ఎన్ పి డి సి ఎల్ అధికారులకు సూచించారు. సమ్మక్క సారలమ్మ గద్దెల వద్దకు అమ్మ వార్లు వచ్చేటప్పుడు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది త్రాడుతో రక్షణగా ఉ ండాలని అన్నారు. పోలీస్ కమిషనర్ తో సహా స్థానిక పోలీస్ ఉ న్నతాధికారులు అమ్మ వార్లు వచ్చేటప్పుడు హాజరై స్వాగతం పలికి గౌరవించుకోవాలని అన్నారు. భక్తులకు మరింత మంచి సేవలందించడానికి వాణిజ్య సంస్థలు , స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలని అన్నారు. జాతరలో సింగరేణి , ఎన్ టి పి సి సంస్థలు



తమ సిబ్బందితో పాటు అదనపు పారిశుద్ధ్య సిబ్బందిని , వాహనాలను ఏర్పాటు చేయాలని అన్నారు. లైటింగ్ ఏర్పాట్లు సింగరేణి సంస్థ , ఎన్ పి డి సి ఎల్ చేయాలని అన్నారు. శివుని విగ్రహం చుట్టూ పొదలు శుభ్రం చేసి , రంగు రంగు బొమ్మలతో గోడలు సుందరంగా తీర్చిదిద్దాలని అన్నారు. మేడారం తరహాలో ఈ ప్రాంత%శీ%లో శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టి సమ్మక్క జాతర కు వైభవం తీసుకురావడంతో పాటు సుందర పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి సింగరేణి సంస్థ చొరవ తీసుకోవాలని అన్నారు. ఈ సంధర్భంగా కార్పొరేటర్లు ధాతు శ్రీనివాస్ , మహంకాళి స్వామి , ముస్తఫా , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సి హెచ్ నాగేశ్వర్ , సింగరేణి ఆర్ జి - 1 జి ఎం చింతల శ్రీనివాస్ , ఎన్ టి పి సి అధికారి సూర్య నారాయణ , ఆర్ ఎఫ్ సి అధికారి వంశీ కృష్ణ , సి ఐ లు ప్రమోద్ రావు, ప్రసాద రావు , టాన్స్ కో ఎ డి ఇ శ్రీనివాస్ దేవాదాయ శాఖ అధికారులు సుజాతా రెడ్డి , కాంతా రెడ్డి , జాతర కమిటీ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి, జక్కమెన కనకయ్య, మోహన్ రెడ్డి, ముక్క రాజయ్య, ముదారి నగేష్, ముదారి చందర్, ఈశ్వర్, ఆశలు, లక్ష్మీనారాయణ, సంతోష్, కుమార్, శంకర్, సతీష్, రవి, తదితరులు పాల్గొన్నారు. కాగా గోదావరి లో పడవను స్వయంగా ఎమ్మెల్యే నడపగా అధికారులు , పాత్రికేయులు ఎక్కి గోదావరి నది ప్రవహించే మీరును మరియు అందులో ఉన్న చెత్తను ఎమ్మెల్యే త్వరగా శుద్ధి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచుల చేతికి చిప్ప ఇచ్చారు..!



అష్ట కష్టాలు పడి సర్పంచ్ పదవిని లాక్కొచ్చారులి
షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
ఫరూక్ నగర్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం
సర్పంచులకు వీడ్కోలు ఇచ్చిన ప్రజాప్రతినిధులు
మండల ప్రజల సమస్యలపై చర్చించిన ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు, అధికారులు

(వాసవ తెలంగాణ)షాద్ నగర్: గత ప్రభుత్వం సర్పంచుల పరిపాలన విధానాన్ని చిందరవందర చేసి వారి చేతిలో చిప్ప పెట్టారని ఎన్నో కష్టనష్టాలు వచ్చి అనేక ఇబ్బందులతో నేడు వారి పదవీకాలం ముగించబోతున్నారని ఇది చాలా బాధగా అనిపిస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఫరూక్ నగర్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ ఖాజా అహ్మద్ ఇద్రిస్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి జెడ్పిటిసి పి. వెంకట్రాంరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బక్కన్న యాదవ్, తాహాసిల్దార్ పార్ధసారథి, వైస్ ఎంపిపి మౌనిక తదితరులు హాజరయ్యారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ప్రజలు, పాలకులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే సత్ఫలితాలు పొందుతామని అన్నారు. గత ప్రభుత్వం సర్పంచుల హక్కులను పూర్తిగా కాలరాసిందని అన్నారు. ఇష్టానుసారంగా గ్రామాలను పరిపాలించిందని ప్రభుత్వ తీరుపై, కేసీఆర్ విధానాలపై విమర్శలు వ్యక్తం చేశారు. అధికారం ఎప్పుడూ ఎవరి సొత్తు కాదని ప్రజలు తలుచుకుంటే ఎవరినైనా అధికారంలోకి తీసుకువస్తారని, వారు తలుచుకుంటే ఎవరినైనా ఇంటికి పంపిస్తారని అన్నారు. సర్పంచుల ఓపికను పరీక్షించిన గత ప్రభుత్వం వారికి సరైన బిల్లులు చెల్లించలేదని అయినప్పటికీ రెండు రోజుల్లో వారి పదవి గడువు ముగిస్తున్నప్పటికీ వారికి రావాల్సిన బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో వారికి పువ్వుల్లో పెట్టి ఇస్తుందని అన్నారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు కూడా సర్పంచులు ఎన్నడు ఇలాంటి విపత్కర పరిస్థితి ఎదుర్కోలేదని అన్నారు. సర్పంచ్ లకు ఎలాంటి స్వేచ్ఛ లేదని అన్నారు. దేశ, రాష్ట్ర రాజకీయాలు చేయవచ్చని కానీ గ్రామ రాజకీయాలు చేయాలంటే ఎంతో ఓపిక కావాలని అన్నారు. గ్రామాల్లో ఆధిపత్య పోరుకు స్వస్తి పలికాలని సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు కలిసి పని చేస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. రాజకీయాల కోసం పిచ్చిపిచ్చి ఆలోచనలు చేయకుండా కలిసి గ్రామ అభివృద్ధి కోసం పాటుపడాలని ఉద్బోధ చేశారు. సర్వసభ్య సమావేశంలో సమస్యలపై చర్చ ఎంపీపీ ఖాజా అహ్మద్ ఇద్రిస్ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో పలువురు ప్రజా ప్రతినిధులు తమ సమస్యలను సభ దృష్టికి తెచ్చారు. ఎంపీటీసీలు భార్గవ కుమార్ రెడ్డి, శ్రీశైలంలు వ్యవసాయ శాఖ అధికారి నిశాంత్ కుమార్ ను ప్రశ్నిస్తూ ఫర్టిలైజర్ కొరతపై మాట్లాడారు.. అదేవిధంగా రైతుబంధు జమ కావలసిన విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యాశాఖ సమీక్షలో భాగంగా ఎంఈఓ శంకర్ రాథోడ్ మండల విద్యా వ్యవస్థకు సంబంధించిన వివరాలను వివరించారు. అదేవిధంగా మధురాపురం కాంపౌండ్ వాల్ నిర్మాణం విషయంలో ఏం చేస్తున్నారని ఎంపీటీసీ భార్గవ్ కుమార్ రెడ్డి మాట్లాడగా అక్కడ సమస్య ఏర్పడిందని సర్పంచ్ శివారెడ్డి చెప్పుకొచ్చారు. అయితే నాయకుల ప్రజాప్రతినిధుల మధ్య ఉన్న మనస్పర్థలను పక్కనపెట్టి విద్యను రాజకీయం చేయకుండా ముందుకు సాగాలని ఎమ్మెల్యే శంకర్ ఇరువురికి సూచించారు. పాఠశాలల్లో స్వీపర్ల సమస్య ఎక్కువగా ఉందని దానిని పరిష్కరించాలని సభ్యులు కోరారు. లింగారెడ్డిగూడెం ఎంపీటీసీ భీష్మ రామకృష్ణ తన పరిధిలో జరుగుతున్న ప్రభుత్వ ఆసుపత్రి పనుల పర్యవేక్షణలో తమకు కూడా సమాచారం ఇవ్వాలని చెప్పారు. ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా తమను కూడా పిలవాలని ఈ సందర్భంగా సభ దృష్టికి తెచ్చారు. ఆర్టీసీ సమీక్ష సమయంలో మొగలిగిద్ద ఎంపీటీసీ శ్రీశైలం బైపాస్ ద్వారా బస్సులు వెళ్తున్నాయని పట్టణానికి బస్సులు రాకపోతే ఎలా అని ప్రశ్నించారు. సదరన్ క్యాంపుల విషయంలో ప్రజలకు అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని అధికారులకు ఎమ్మెల్యే శంకర్ సూచించారు. ఆర్ అండ్ బి శాఖా సమీక్ష సందర్భంగా లింగారెడ్డి గూడ వద్ద నిర్మిస్తున్న ఆంజనేయస్వామి గుడి వ్యవహారంలో కాంట్రాక్టర్ ఒప్పుకున్న ఏడు లక్షల రూపాయల్లో సగం మాత్రమే ఇచ్చారని మిగతా డబ్బులు ఇప్పించాలని ఎమ్మెల్యే ద్వారా ఆర్అండ్ బీ అధికారులపై ఎంపిటిసి భీశ్వ రామకృష్ణ ఒత్తిడి తెచ్చారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖకు సంబంధించిన సమీక్షను సూప= ర్వైజర్ విజయలక్ష్మి నిర్వహించారు. మంచినీటి సరఫరా విషయంలో పీర్లగూడ గ్రామానికి సమస్య ఏర్పడిందని వాటిని వెంటనే పరిష్కరించాలని ఇరిగేషన్ అధికారులకు ఆ గ్రామ సర్పంచ్ ముబీన్ గోరి సూచించారు. అటవి శాఖ సమీక్ష సందర్భంగా ఇటీవలే హైనా దాడులకు పశుసంపద నశిస్తుందని అధికారిని ఎమ్మెల్యే వివరణ కోరారు. అటవీ సిబ్బంది అజీజ్ మాట్లాడుతూ.. హైనాని పట్టుకునే ప్రయత్నం చేస్తున్నామని అయినా దాడిలో మృతి చెందిన పశువులకు సంబంధించిన రైతులకు నష్టపరిహారం మంజూరు అయిందని తెలిపారు. ఈ సందర్భంగా రైతులు నిర్మలమ్మ, గోవింద్, మహేందర్ రెడ్డి తదితరులకు నష్టపరిహారం డబ్బులు చెల్లించామని పేర్కొన్నారు. అదేవిధంగా అటవి సంపదను కాపాడాలని ఎమ్మెల్యే శంకర్ సిబ్బందికి సూచించారు. ఇంకా అనేక శాఖలకు సంబంధించిన సమీక్ష కొనసాగింది. గొర్రె కసాయిని నమ్మినట్టు సర్పంచులు నమ్మారు సర్పంచుల పదవీకాలం ముస్తుండడంతో చివరి మండల పరిషత్ సర్వసభ్య సభలో మధురాపూర్ సర్పంచ్ శివారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అందరూ సర్పంచ్లు అధికార పార్టీకి చెందినవారు కావడంతో అప్పట్లో తమ సమస్యలు కక్కలేక మింగలేక చచ్చామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కొత్త ప్రభుత్వం సిబ్బందికి నెలసరి జీతాలు వెంటనే ఇవ్వాలని కాంటాక్ట్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని చెక్కులు ప్రభుత్వం ఇచ్చాక మూడు నాలుగు నెలల సమ-యం పడుతుందని దానిని సవరించి ఎప్పటికప్పుడు చెక్కులు పాస్ అయ్యేలా చూడాలని ఎమ్మెల్యే శంకర్ కు సర్పంచ్ శివారెడ్డి సూచించారు. ఐదేళ్లపాటు తమకు సహకరించిన మండల పరిషత్ అధికారులు ఇతర సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మా ప్రభుత్వం బాగా చేసింది గత ప్రభుత్వంలొ అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాల అభివృద్ధికి పాటుపడ్డారని గ్రామంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని లింగారెడ్డి గూడ గ్రామ మహిళా సర్పంచ్ భిష్వ మాధవి రామకృష్ణ అన్నారు. సర్పంచ్ పదవి కాలం అయిపోతుందని తమకు సహకరించిన గత ప్రభుత్వానికి ఇప్పుడు వచ్చిన నూతన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. సర్పంచ్ పదవి ఎన్నో సవాళ్ల మధ్య కొనసాగుతుందని తమకు సహకరించిన గ్రామ ప్రజలకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మండల సర్పంచులకు అందరికీ స్థానిక ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు.

## సంగారెడ్డి జిల్లా కంది మండలంలోని జిల్లా జైల్లో పాన్ ఇండియా క్యాంపెయిన్ అవగాహన సదస్సు.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్. ప్రతినిధి టీ. మాణిక్యం : సంగారెడ్డి జిల్లా కంది మండలంలోని జిల్లా జైల్లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పాన్ ఇండియా క్యాంపెయిన్ అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. సంస్థ కార్యదర్శి హనుమంతరావు మాట్లాడుతూ 18 సంవత్సరాల కంటే ఎక్కువ శిక్ష అనుభవిస్తున్న వారిని గుర్తించి న్యాయ సాయం అందించేందుకు ఈ కాయంపై నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా జైలు అధికారులు పాల్గొన్నారు.



## మల్కాజ్గిరి కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడిగా జీడి చరన్ జిత్ గౌడ్

వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజ్గిరి :మల్కాజ్గిరి నియోజకవర్గం యూత్అధ్యక్షుడిగా జీడి చరన్ జిత్ గౌడ్, నామినిట్ చేయడం జరిగింది ఈరోజు మాజీ ఎమ్మెల్యే నివసం లో నియామక పత్రాన్ని మల్కాజ్ గిరీ మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంత రావు జిల్లా అధ్యక్షుడు శ్రవణ్ కుమార్ రెడ్డి, చేతుల మీదుగా అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమం లో బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్,ఏ బ్లాక్ అధ్యక్షుడు అశోక్ రెడ్డి, జి ఎన్ వి సతిష్ కుమార్, బి కే శ్రీనివాస్,జీడీ సంపత్ గౌడ్, వైనాల ప్రవీణ్, జీడీ నవీన్ గౌడ్, నాగేష్ గౌడ్, నాగేందర్ గౌడ్, రోహిత్ గౌడ్, కొండ గౌడ్, సనాది శంకర్, సాయి బాబా, సాయి కిషోర్, నితిన్ గౌడ్, రోహిత్, జాన్,



జెస్టిన్, తదితరులు పాల్గొన్నారు,

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :రామన్నపేట మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయం, సిసి రోడ్లను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సోమవారం ప్రారంభించారు. అనంతరం గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గోదాసు శిరీష పృధ్వీరాజ్, జడ్పిటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్, వైస్ ఎంపీపీ నాగర్ ఉపేందర్,ఎంపీటీసీ లు ఎండి రేహాన్, వనం హర్షిని చంద్రశేఖర్,మాధూరి జ్యోతి రామచంద్రన్, బడుగు రమేష్,ఎంపీడీవో జి జలంధర్ రెడ్డి, తాసిల్దార్ లాల్ బహుదూర్ ,కాంగ్రెస్ నాయకులు గంగుల వెంకటరాజు రెడ్డి, మందడి ప్రభాకర్ రెడ్డి, సిరిగిరెడ్డి మల్లారెడ్డి, జేల్లా వెంకటేశం, జినుకుల ప్రభాకర్ ,రాయిని రమేష్, మందడి ఉదయ్ రెడ్డి, కోట సుధాకర్ మండల నాయకులు ప్రభుత్వ



అధికారులు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నప్రాసన వేడుకల లో పాల్గొన్న టిపిసిసి మెంబర్లు డిసిసిబి డైరెక్టర్లు జిల్లా కాంగ్రెస్ నాయకులు, యాదవ సంఘం నాయకులు

కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన మత్స్య శాఖ సొసైటీ అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు - నాగలక్ష్మిల మనవరాలైన
చి. పర్ణిక మరియు ధర్మ సోత్ నాగేశ్వరరావు - పార్వతిల కుమారుడు చి, తారక రామ్ పుట్టు వెంట్రుకలు తీయు వేడుకలు పండితాపురం బస్టాండ్ లో వేర్వేరు ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్లు నాగ సీతారాములు, పుచ్చకాయల వీరభద్రం, డిసిసిబి డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు, పులిగండ్ల మాధవరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్, ఏపూరి మహేందర్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా యువజన అధ్యక్షుడు చిత్తారి సింహాద్రి యాదవ్, దుబాకుల శ్రీనివాస్ లు పాల్గొని అక్షింతలు వేసి చిరంజీవి పర్ణికను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పర్ణిక తల్లిదండ్రులు మేకల లక్ష్మీనారాయణ, శ్రీవిద్య దంపతులు అతిథులకు ఘనంగా విందు



ఏర్పాటు చేశారు. రాజకీయ ప్రముఖులు మరియు బంధువులతోపాటు గ్రామ ప్రజలందరూ విచ్చేసిన ఈ కార్యక్రమం వివాహ వేడుకను తలపించింది. డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలిచి, అందరికీ దగ్గరుండి కార్యక్రమం ఏర్పాట్లను చూశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ సంఘం ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సానుభూతిపరులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు

## మేకల మల్లి బాబుకు డిసిసిబి చైర్మన్ పదవి ఇవ్వాలని డిమాండ్

జనవరి 29 ఖమ్మం సూదినం:కొణిజర్ల మండలం గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ డిమాండ్ డిసిసిబి చైర్మన్ పదవి మేకల మల్లి బాబు యాదవ్ కి ఇవ్వాలి. ఈరోజు కొణిజర్ల మండల కేంద్రంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఖమ్మం జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ కార్యదర్శి గుదే భద్రయ్య,కొణిజర్ల మండలం యాదవ్ సంఘం కార్యదర్శి పదిమల నరేష్ లు మాట్లాడుతూ డీసీసీబీ డైరెక్టర్ గా మల్లి బాబు యాదవ్ గత 15 సంవత్సరాల నుంచి డిసిసిబి డైరెక్టర్ గా పని చేస్తున్నారని,గతంలో కామేపల్లి జడ్పిటిసిగా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, గొర్రెల పెంపకం దారుల స్టేట్ డైరెక్టర్ గా అనుభవమున్న మల్లి బాబు యాదవ్ గారికి %ణజజదీ% చైర్మన్ గా అవకాశం ఇవ్వాలని ఖమ్మం జిల్లా కు చెందిన తెలంగాణ రాష్ట్ర మంత్రులను కోరడం జరిగింది దాదాపు 30 సంవత్సరాల నుండి బీసీ సంఘాలలో మరియు యాదవ సంఘం లో, గొర్రెల పెంపకం సహకార యూనియన్ చైర్మన్ గా పనిచేసి, అగ్రకుల రాజకీయాల, మరియు టిఆర్ఎస్ పార్టీ రాజకీయ కుట్రలకు 57రోజులు జైలు జీవితం గడిపిన మల్లి బాబు యాదవ్ ను దృష్టిలో పెట్టుకొని ఒక



బీసీకే డీసీసీబీ ఇయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొణిజర్ల మండలం అనేక గ్రామాల నుంచి వచ్చిన యాదవ కురుమ అధ్యక్షులు కొణిజర్ల గ్రామ అధ్యక్షులు చింతల ఎల్లి బాబు కొణిజర్ల గ్రామ కార్యదర్శి ముత్తయ్య ,సాలబంజర గ్రామ అధ్యక్షులు తుప్పత్తి వెంకటేశ్వర్లు ,కొణిజర్ల గొర్ల పెంపకదారుల సహకార సంఘం సభ్యులు బండారు కిషన్ రావు, తద్దె మహేష్, లాలాపురం అధ్యక్షులు ఇమ్మడి రామారావు లాలాపురం ,చైర్ పర్సన్ కూరాకుల నర్సయ్య కూరాకుల నాగరాజు తుమ్మలపల్లి కార్యదర్శి చింతల లక్ష్మీ నరసింహారావులి వివిధ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## ఆరేండ్ల కల స కారమైన వేళ గ్రామానికి బస్ సర్వీసు

జనవరి 29 కూసుమంచి వాస్తవ తెలంగాణ:పొంగులేటి చొరవతో సాకారమైంది. గత ప్రభుత్వంలో ఉన్న ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు తమ గ్రామానికి బస్సు సర్వీస్ ఏర్పాటు చేయించాలని విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని చెబుతూ ఇదే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి దృష్టికి ఆదివారం తీసుకువెళ్ళారు. వెంటనే ఆయన ఆర్టీసీ అధికారులతో మాట్లాడారు. గ్రామస్తుల కోరిక మేరకు బస్సు సర్వీస్ ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన అధికారులు బస్సు సర్వీస్ ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. సోమవారం ఉదయాన్నే ఆ గ్రామానికి బస్సు రావడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో ఎనికె జానకి రామయ్య, మన్నే నగేష్, శీలం పెద్ద వెంకటేశ్వర్లు, పుసులూరి వి




## ఆయిల్ ఫాం సాగుపై అవగాహనా సదస్సు

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :రామన్నపేట:- ఆయిల్ ఫాం రైతులకు సిరిపురం గ్రామంలో రైతు మేక అశోక్ రెడ్డి ఆయిల్ ఫాం క్షేత్రంలో ఆయిల్ ఫాం సాగు చేసే రైతులకు తొటల పెంపకం,ఎరువుల యాజమాన్యం,నీటి యాజమాన్యం మరియు అబ్లేషన్ (పూత తీయడం) అనే అంశాలపై రైతులకు క్షుణ్ణంగా వివరించడం జరిగింది. ఈ సందర్భంగా (టిఎస్.ఆయిల్ ఫెడ్) రాష్ట్ర టెక్నాకల్ అడ్వైజర్ బి.రాజశేఖర్ రెడ్డి అవగాహన సదస్సులో మాట్లాడుతూ ఆయిల్ ఫాం సాగుపై రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,చిర పురీగులు,తెగుళ్ళు,బయో ఫెర్టిలైజర్ ఆవశ్యకత,పర పరాగ సంపర్కానికి దోహదపడే కీటకాల ఆవశ్యకత మరియు వాటిని సేకరించుకునే విధానం,గెలల కొనుగోలు కేంద్రాలపై, మార్కెటింగ్, రాయితీల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కో-ఆర్డినేటర్ ఏ.ప్రవీణ్ కుమార్,మండల ఫీల్డ్ ఆఫీసర్



వై.ప్రశాంత్,రైతులు జనార్దన్ రెడ్డి,కట్ట నారాయణ రెడ్డి,సుదేష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో తెలంగాణ ఆర్టీసీ ఎస్సీ ,ఎస్టీ సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ (2024)గ్రేటర్ హైదరాబాద్ ఎగ్జిక్యూట్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం చైర్మన్ పి .సుభాష్ మరియు అధ్యక్షులు దుబ్బాక యాదయ్య ప్రధాన కార్యదర్శి బి. పద్మారావు డిప్యూటీ జనరల్ వి. బాబు వైస్ ప్రెసిడెంట్ జి. నర్సింలు సంజీవ ,పాండరీ మొదలగు వారు పాల్గొన్నారు



## కెటిఆర్ కి మతి భ్రమించింది

-టివియువి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమావత్ లాల్ సింగ్

ఆర్మూర్, జనవరి 29, వాస్తవ తెలంగాణ న్యూస్ :తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను పదేళ్లు మర్చిపోయి రాష్ట్రాన్ని నిలువు దోపిడి చేసిన కేసిఆర్ కుటుంబం నేడు అధికారం కోల్పోయేసరికి ఆగం ఆగం అయ్యి అరుస్తున్న తీరును చూసి తెలంగాణ ప్రజలు నవ్వుతున్నరని తెలం గాణ విద్యార్థి ఉద్యమ వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమావత్ లాల్ సింగ్ అన్నారు. తెలంగాణ కోసం కొట్లాడిన ఉద్యమ కారులను రాష్ట్రం ఏర్పడ్డక అవమానించి అణిచివేసిన చరిత్ర కేసిఆర్ కుటుంబానిది అని ఎన్నికల్లో ఘోరంగా ప్రజలు ఓడించిన బుద్ధి మారలే దని పేర్కొన్నారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమిత-ులైన తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రో" కోదండరాం గారి నియమకం పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. తెలంగాణ కోసం కొట్లాడిన ఉద్యమ కారులను ప్రజా ప్రభుత్వం గౌరవిస్తుంటే బిఆర్ఎస్ నాయ కులు కేటీఆర్ అధికారం కోల్పోవడంతో అవాకులు చెవాకులు మాట్లాడుతున్నరాని అన్నారు. తెలంగాణ పేరును తన పార్టీ నుండి తొలగించుకోని దేశ్ కీ నేత కేసిఆర్ అని ప్రగల్భలు పలికి తెలంగాణ సంపదతో ఇతర రాష్ట్రాలకు రాజకీయ యాత్రలు చేసి దుబారా చేసిన వాళ్ళు నేడు తెలంగాణ తెలంగాణ అని కల వరం చెందుతున్న తీరును ప్రజలు గమనిస్తున్నరని వెల్లడించారు. తెలంగాణ ప్రజలు ఎప్పుడో దూరం అయ్యారని, ప్రజలు ఎన్ని కల్లో ఓడించిన త-రువాత కేటీఆర్ కు తెలంగాణ గుర్తుకు వచ్చిందని ఆరోపించారు. కేటీఆర్ తీరు మర్చుకొక పోతే వచ్చే పార్లమెంట్ ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ కనుమరుగు కావడం ఖాయం అని జ్యోస్యం చెప్పారు.



## ఆర్మూర్ పట్టణంలోని నవనాథ సిద్దేశ్వర స్వామిని దర్శించుకున్న

**-కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి**

ఆర్మూర్, జనవరి 29, వాస్తవ తెలంగాణ న్యూస్ : నిజాంబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని నవనాథ సిద్దులగుట్ట సిద్దేశ్వర స్వామిని కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులతో, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు దర్శించుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ నిజాంసాగర్ కెనాల్ చైర్మన్ యల్ల సాయి రెడ్డి, ఆర్మూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిబాబా గౌడ్, ఫతేపూర్ శ్రావణ్ రెడ్డి, కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు ఇస్సఫలి జీవన్, మాజీ కౌన్సిలర్ పూల నరసయ్య కొంతం,మురళీధర్ ఆలూరు,నందిపేట్ మండల అధ్యక్షుడు విజయ్,మంద మహిపాల్,సాయి రెడ్డి,



గంగారెడ్డి,శంకర్,జిమ్మి రవి, మహేందర్, చెన్నా రవి, శ్రీనివాస్, భూమారెడ్డి, గోపి, చరణ్ రెడ్డి, చిక్కు, ఫయుం భాయ్, అజ్జు భాయ్,ఎస్ కే బబ్లు, రాజు భాయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు

## ఆర్మూర్ ప్రెస్ క్లబ్ భవన కమిటీ సభ్యుల నియామకం

ఆర్మూర్, జనవరి 29, వాస్తవ తెలంగాణ న్యూస్: ఆర్మూర్ ప్రెస్ క్లబ్ భవన నిర్వహణ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నవనాథపురం, ఆర్మూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మంచిర్యాల నరేందర్, ప్రశాంత్ తెలిపారు. ఆర్మూర్ పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట గల ప్రెస్ క్లబ్ భవనం లో సోమవారం రెండు క్లబ్ లకు చెందిన సభ్యులతో ప్రెస్ క్లబ్ భవన నిర్వహణ కమిటీ ఎన్నికలను నిర్వహించారు. భవన కమిటీ సభ్యులుగా ఖోడే మనోహర్, సురేందర్ గౌడ్, గోలీ పురుషోత్తం, రాజేందర్, పింజా సురేందర్, శికారి శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నవనాథపురం, ఆర్మూర్ ప్రెస్ క్లబ్ ల అధ్యక్షులు మంచిర్యాల నరేందర్, నెమిలి ప్రశాంత్ లు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ భవన కమిటీ అభివృద్ధికి సభ్యులందరూ తోడ్పడాలని అన్నారు. భవన సంరక్షణ, నిర్వహణ బాధ్యతలు పూర్తిగా కమిటీ నిర్వహించాలని సూచించారు. ఆర్మూర్ ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి కృషి చేసిన నవనాథపురం




సభ్యులను జర్నలిస్టులు సన్మానించారు. భవన నిర్మాణానికి కృషి చేసిన పార్దెం సంజీవ్, సుంకరి గంగామోహన్, సురేందర్ గౌడ్, నెమలి ప్రశాంత్ లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నవనథపురం, ఆర్మూర్ ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## పిఆర్టియు 2024 డైరీ ని ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డికి అందజేత

ఆర్మూర్ జనవరి 29 వాస్తవ తెలంగాణ న్యూస్ : ఆర్మూర్ పట్టణంలోని సోమవారం రోజన పిఆర్టియు 2024 డైరీ ని ఆర్మూర్ నియోజకవర్గం ( కాంగ్రెస్ ) ఇంచార్జి వినయ్ రెడ్డికి అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పత్రిక సంపాదకులు పెంట జలంధర్ జిల్లా క్రమశిక్షణ కమిటీ చైర్మన్ ఇట్ట%శీ% గోపాల్ ఆర్మూర్ డివిజన్ ఇంచార్జ్ తుమ్మల లక్ష్మణ్ పటేల్ ఆర్మూర్ అర్బన్ అధ్యక్షులు ఎస్ రవికుమార్ ఆలూర్ మండల అధ్యక్షులు అశ్వక్ హైమద్ అర్బన్ ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి ఆర్మూర్ మండల ప్రధాన కార్యదర్శి సంఘం అశోక్ సౌడ సంతోష్ రాష్ట్ర అసోసియేట్ స్.జి. శ్రీనివాస్



ఆర్మూర్ మండల అసోసియేట్ నర్సింహా రెడ్డి గార్లు పాల్గొన్నారు

## పద్మశ్రీ అవార్డు గ్రహీత ను సన్మానించిన ఎంపీపీ జ్యోతి బలరాం

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య కి ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించిన సందర్భంగా రామన్నపేట ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం సోమవారం ఘనంగా శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు, దోమల సతీష్ ,గాదె పారిజాత, నాయకులు గంజి బాలమని, ఈసం ప్రభాకర్ రెడ్డి ,నకరికంటి అశోక్ ,ఎడ్ల రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## లింగారాం తండాలో వరి పొలం పరిశీలించిన వ్యవసాయ అధికారి వాణి

జనవరి 29 కూసుమంచి వాస్తవ తెలంగాణ :కూసుమంచి మండలంలోని లింగారంతండ గ్రామంలో వరి పొలాలను మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి సందర్శించారు. ఈ సందర్భంగా వరిలో అగ్గి తెగులు గమనించడం జరిగిందని తెలియజేశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ఈ తెగులు వ్యాప్తికి అనుకూలంగా న్నాయని, ఈ తెగులు నివారణకు వరి పొలంలో మరియు గట్ల మీద ఉన్న కలుపు మొక్కలను తీసివేయాలని సూచించారు. ప్రారంభ దశలో నివారించనట్లయితే తదుపరి దశలో మెడ విరుపు ఆశించి తీవ్ర నష్టం కలిగిస్తుందని తెలియజేశారు. ఈ తెగులు నివారణకు కార్బెండజిమ్ మందును ఎకరానికి 100 గ్రాములు చొప్పున లేదా ట్రైసైక్లజోల్ 75% %ఙ్రూ% ఎకరానికి 200 గ్రాములను పిచికారి చేయడం వల్ల నివారించవచ్చని



సూచించారు. ఈ కార్యక్రమం లో %ూజూ% వంశీకృష్ణ మరియు

## సూర్యాపేటలో ఉద్రిక్తత.

కౌన్సిలర్ ల మధ్య తలెత్తిన ఘర్షణలికొద్దిరోజులుగా మున్సిపాలిటీలో కొనసాగుతున్న అవిశ్వాస రగడ. పోలీసుల రంగ ప్రవేశం తో చక్కబడ్డ పరిస్థితులు సూర్యాపేట టౌన్,జనవరి 28 వాస్తవ తెలంగాణ న్యూస్ :అవిశ్వాసానికి మద్దతుగా ఉన్న కౌన్సిలర్లు అవిశ్వాసానికి అవిశ్వాసాన్ని వ్యతిరేకించిన కౌన్సిలర్ మధ్యన ఆదివారం మధ్యాహ్నం పరస్పర దాడులు తోపులాట జరగడంతో సూర్యాపేటలో తీవ్ర ఉద్విక్త పరిస్థితులు నెలకొని ఉన్నాయి. సూర్యాపేట మున్సిపాలిటీలో 48 వార్డు సభ్యులకు గాను అవిశ్వాసానికి మద్దతుగా 32 మంది కౌన్సిలర్ లు సంతకాలు పెట్టి అవిశ్వాస తీర్మానాన్ని కావాలని కలెక్టర్కు వె-ంమోరన్నో సమర్పించారు ఈనెల 27న శనివారం అవిశ్వాస తీర్మానం జరిగింది. అయితే అవిశ్వాస తీర్మాన కాపిలో పేరున్న 45 వార్డ్ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ సమావేశానికి ముందు జంప్ కావడంతో అవిశ్వాసం వీగిపోయింది. అవిశ్వాస తీర్మానానికి కౌన్సిలర్లు ఎవరూ కూడా హాజరు కాకపోవడంతో సాయంత్రం వరకు సమయం ఇచ్చిన కలెక్టర్ అవిశ్వాసం వీ గిపోయిందని ప్రకటించారు. అవిశ్వాసానికి మద్దతుగా సంతకాలు చేసిన 32 మంది కౌన్సిలర్లు లలో ఒక కౌన్సిలర్ అవిశ్వాసానికి రాకపోవడంతో అవిశ్వాస తీర్మానం దిగిపోయింది. దీంతో నేరుగా బాలాజీ గార్డెన్ కు చేరుకున్న 31 మంది కౌన్సిలర్లు విలేకరుల సమావేశం నిర్వహించి తమతో కలిసి రాని గండూరి పావని కృపాకర్ చరిత్రలో ద్రోహిగా మిగిలిపోతాడని విలేకరుల సమావేశంలో ప్రకటించారు. సమయానికి రాకుండా మోసం చేయడం తో ఆదివారం గండూరి పావని ఇంటి ముందు



మిగతా కౌన్సిలర్ ల ధర్నా నిర్వహించారు. కోడిగుడ్లు విసరడంతో ఉద్రిక్త పరిస్థితులకు దారి తీశాయి .ఈలోపుగా చైర్పర్సన్ అనుకూల బీఆర్ఎస్ వర్గాలు కూడా గండూరి పావని కృపాకర్ కు మద్దతుగా అక్కడికి చేరుకోవడంతో తోపులాటలు జరిగాయి. ఈ దాడిలో కౌన్సిలర్ కొండపల్లి నిఖిల కు గాయాలయ్యాయి.దీంతో కోపోద్రిక్తులై పరస్పరం ఇరు వర్గాల కౌన్సిలర్లు దాడి చేసుకోవడంతో రంగంలోకి దిగిన పోలీసులు పరిస్థితులు చక్కదిద్ది ఇరువర్గాలను చెదరగొట్టారు.ఇరు వర్గాల ఘర్షణ నేపథ్యంలో బారీగా పోలీసులు మోహరించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు చేపట్టారు.

# 79.59% కుటుంబాల్లో కుల గణన పూర్తి



బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ :: రాష్ట్రంలో కుల గణన ప్రక్రియ శరవేగంగా సాగుతోంది. 1.67 కోట్ల కుటుంబాల్లో 4.89 కోట్ల మంది ప్రజలు ఉండగా, ఇప్పటి వరకు 1.33 కోట్ల కుటుంబాల్లోని 3.39 కోట్ల మంది వివరాలను గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది నమోదు చేశారు. అందులో భాగంగా బాపట్ల 28వార్డ్ లో సర్వే చేస్తున్నా వాలంటీర్స్, సచివాలయం సిబ్బంది ఈరోజు నిర్వహించారు . మొత్తంగా 79.59 శాతం కుటుంబాల్లో కుల గణన పూర్తయ్యింది. రేపటితో ప్రక్రియ పూర్తికానుండగా, ఇంకా ఎవరైనా మిగిలిపోతే ఫిబ్రవరి 2 వరకు సచివాలయాల్లో వివరాలు

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ఆర్థిక సహాయం



బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ :బాపట్ల శాసనసభ్యులు ఆంధ్ర రాష్ట్ర మాజీ ఉపసభాపతి కోన రఘుపతి ఆదేశాల మేరకు పదో వార్డు ఇంచార్జ్ ఇనగలూరి మాల్యాద్రి ఆధ్వర్యంలో బాపట్ల పాడిసన్ పేట నందు నిన్న రాత్రి చనిపోయిన గాడికోయల రూతుమ్మ మట్టి ఖర్చులు నిమిత్తం.... వారి కుటుంబానికి వైయస్సార్ భీమా క్రింద రూ -10000 సచివాలయ ఆమెనిటీస్ సెక్రటరీ పేర్లి ఆనంద్ ....ఆలాగే వైయస్సార్ ఆసరా 4వ విడత క్రింద మెప్మా రూ-తుమ్మ భర్త అయినా దగ్గు మళ్ళీ నవకాంత్ కు రూ10000/ మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ఆర్థిక సహాయం.... ఇనగలూరి మాల్యాద్రి వైఎస్ఆర్సిపి పదో వార్డు ఇంచార్జ్ సమక్షములో కుటుంబ సభ్యులకు అందచేయటం జరిగింది

# క్రైస్తవుల పట్ల జరుగుతున్న దాడులను అరికట్టాలి



బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ : బాపట్ల జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం నందు ఏర్పాటుచేసిన స్పందన కార్యక్రమానికి ప్రార్థన సహవాస మందిరం సంఘస్తులు విచ్చేసి సంఘంపై జరుగుతున్న దాడులు పట్ల జిల్లా కలెక్టర్ వారికి అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా పాస్టర్ ఎడ్వర్డ్ ధమాస్ మాట్లాడుతూ బాపట్ల రూరల్ పరిధిలోని కొండుబట్లవారిపాలెం గ్రామం నందు ప్రార్థన సహవాసం అనే మందిరము దాదాపు 45 సంవత్సరాల కాలం నాటి నుండి అక్కడి స్థానిక సంఘస్తులు జరుపుకుంటూ ఉన్నారు. ఈ నేపథ్యంలోని మందిరం కోసం పక్కనే ఐదు సెంట్ల స్థలాన్ని సంఘస్తులు కొనుగోలు చేశారు. అయితే ఆ ఐదు సెంట్ల స్థలానికి హద్దురాళ్ళు దింపుతున్న నేపథ్యంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు ఆ ప్రదేశానికి విచ్చేసి కాసేపు గందరగోళ వాతావరణాన్ని నెలకొల్పారు. మా హిందువుల ఉంటున్న ఈ ప్రదేశంలో క్రైస్తవ మతాలకి చెందిన చర్చి లాంటివి ఇక్కడ నిర్మించకూడదంటూ క్రైస్తవుల పట్ల అసభ్యకరంగా మాట్లాడి దాడికి దిగారన్నారు. భారతదేశంలో మతస్వేచ్ఛ అనేది ప్రతి ఒక్కరికి ఉంది. బాపట్ల కొండుబట్ల వారి పాలెం లో మాత్రం ఇది అమలు కావడం లేదని పాస్టర్ పేర్కొన్నారు. కేవలం తాము క్రైస్తవులను కాబట్టి మమ్మల్ని ఇంత చిన్నచూపు చూస్తూ మా పట్ల దౌర్జన్యానికి దిగుతున్నారని పాస్టర్ వాపోయారు. తక్షణమే ఇటువంటివి మళ్లీ పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు మాలాంటి క్రైస్తవుల పట్ల న్యాయం జరపాలని మతస్వేచ్ఛ అందరికీ సమానంగా ఉంటుందని అధికారులు ఈ విషయం పట్ల తగు చర్యలు తీసుకోవాలని పాస్టర్ ఎడ్వర్డ్ దామస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్న గౌడ పాలెం సభ్యులు, మరియు చర్చి సభ్యులు పాల్గొన్నారు....

# తాత్కాలిక నివాస వసతి కల్పించండి స్పందనలో కలెక్టర్‌కు నక్కల కులస్తుల మొర.




బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ :చీరాల పట్టణంలో చిరు వ్యాపారాలు చేసుకుంటూ నివాస స్థలాలు, ఇళ్లు లేక పోవడం వలన రిజిస్టర్ ఆఫీస్ ఎదురుగా ప్రధాన వీధిలో ఉదయం తోపుడుబండ్లపై చిన్న చిన్న వస్తువులను అమ్ముకుంటూ రాత్రులు రోడ్ల మీదనే చంటి బిడ్డలతో ఎండలోను, చలిలోనూ, వానలోనూ నడివీధులలోనే జీవించవలసి వస్తుంది అని బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందనలో నక్కల కులస్తులు మొరపెట్టుకున్నారు, సోమవారం స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రంజిత్ భాషకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిలభారత గిరిజనుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పర్రె కోటయ్య మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా నివాస స్థలాలు లేక రోడ్ల మీదే నక్కల కులస్తులు 18 కుటుంబాలు జీవిస్తున్నారు. నివాసాలు లేకపోవడం వలన బిడ్డలను బడికి పంపించాలని ఉన్న పంపించలేకపోతున్నారు, వయ-సుకు వచ్చిన ఆడపిల్లలకు సైతం రక్షణ కరువైంది అన్నారు. చీరాల పట్టణంలో కుందేరు ప్రాంతంలో వీరికి ప్రభుత్వమే తాత్కాలిక నివాసాలు కల్పించినచో వారి జీవన ప్రమాణాలు మెరుగుదల అయ్యే అవకాశం ఉన్నది అన్నారు. ఈ కార్యక్రమంలో బి.వి.ఆర్.సి రీజనల్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు ఎస్సీ. ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు గూదే రాజారావు మాట్లాడుతూ 70 ఐదేళ్ల స్వతంత్ర భారతదేశంలో నిలువ నీడ కల్పించమని నేటికి దళితులు గిరిజనులు విజ్ఞప్తి పెట్టుకోవాల్సి రావడం దురదృష్టకరమని అన్నారు. నక్కల కులస్తులు గత సంవత్సరం ఆగస్టు నెలలో సెప్టెంబర్ నెలలో కలెక్టర్ గారిని కలిసి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అప్పటివరకు తాత్కాలిక వసతి అయిన కల్పించండి అని కోరి ఉన్నారని నేటికీ ఆ విధంగా అధికారులు చర్యలు చేపట్టకపోవడం విచారకరం అన్నారు. ఇప్పటికైనా నక్కల కులస్తులకు చీరాల పట్టణంలో తాత్కాలిక వసతిని ప్రభుత్వమే కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిబిఆర్సి ఏరియా కో-ఆర్డినేటర్ వి. భగవాన్ దాస్ నక్కల కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జోనల్ కమిషనర్ రవికిరణ్ కు వినతి పత్రం

**అందజేసిన: కార్పొరేటర్ సునీత రాము**



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజ్గిరి :గౌతమ్ నగర్ డివిజన్ లో మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ జోనల్ కమిషనర్ రవికిరణ్ కు వినతి పత్రం అందజేశా-రు. గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో సిసి రోడ్ల నిర్మాణం చేయాల్సి ఉందని వాటి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని జోనల్ కమిషనర్ కోరారు సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ మేకల సునీత రామ్ యాదవ్ తెలిపారు

# ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వేముల వీరేశం.




రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ : రామన్నపేట మండల కేంద్రంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ను నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాములు మాట్లాడుతూ గత కొద్ది రోజుల క్రితం మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూతబడిన పాఠశాలలన్నిటిని పునః ప్రారంభిస్తామని ప్రకటించడం పట్ల ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘ పక్షాన హర్షం వ్యక్తం చేశారు. సాధ్యమైనంత త్వరగా ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటుచేసి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కట్ట మల్లయ్య మండల ప్రధాన కార్యదర్శి జనపాల కిషన్ రామన్నపేట సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగుల వెంకట రాజిరెడ్డి సిరిగిరెడ్డి మల్లారెడ్డి ,ఎండి రెహాన్ ఎండి జమీరుద్దీన్ జెల్లా వెంకటేశం తిమ్మాపురం మహేందర్ రెడ్డి వనం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నాడు నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు అద్భుతంగా ఉన్నాయి.

**ప్రముఖ సినీ రచయిత కోన వెంకట్**



బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ :బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం గణపవరం గ్రామంలో నాడు నేడు పనులు జరిగిన ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆదివారం ప్రముఖ సినీ రచయిత కోన వెంకట్ పరిశీలించారు. నాడు నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు అన్ని కల్పించారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను నాడు నేడు పథకం ద్వారా మార్చి వేశారని ఆయన ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. ఆరోగ్యవంతమైన ఆహారం, పిల్లల చదువులకు కావలసిన పుస్తకాలు, యూనిఫామ్, షూస్, డిక్షనరీ, ట్యాబులు మొదలగునవి అందజేయడం ద్వారా విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు మెరుగయ్యాయన్నారు. అనంతరం విద్యార్థులతో ఇంగ్లీషులో ముచ్చటించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆయనతో తిరిగి ఇంగ్లీషులోనే అన్ని ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. నాడు నేడు పథకం పేదలు చదువుకొనే ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులను మార్చి వేసిందన్నారు. ఈ పథకం పేద విద్యార్థుల పాలిట గొప్ప వరమన్నారు. ఇంతలా చదువు గురించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలోచిస్తున్నారు కాబట్టి అక్షరాస్యత శాతం పెరిగిందన్నారు.

# టిడిపి, జనసేన నాయకులు రా కదిలి రా కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపిన వీరభద్ర గౌడ్



ఆలూరు జనవరి 29 వాస్తవ తెలంగాణ న్యూస్:-ఆలూరు ఆదివారం రోజు పత్తికొండలో జరిగిన రా కదలి రా కార్యక్రమనికి ఆలూరు తాలూకా ఆరు మండలాల నుంచి వేలాదిగా తరలివచ్చిన తెలుగుదేశం కార్యకర్తలకు, నాయకులకు, నందమూరి తారక రామారావు అభిమానులకు, మరియు బాలకృష్ణ అభిమానులకు, జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ అభిమానులకు రా కదిలి రా కార్యక్రమం విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్క కార్యకర్తకు పేరుపేరున ప్రత్యేక ధన్యవాదములుతెలియజేస్తున్నాను అని ప్రియతమ నాయకుడు తెలుగుదేశం పార్టీ ఆలూరు నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ వర్యులు వీరభద్ర గౌడు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ కార్యదర్శి ఉచ్చిరప్ప యాదవ్, ఆలూరు మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సాలే సాహెబ్, హలహర్వి శ్రీధర్, వన్నూరువలి, టిడిపినాయకులు,కార్యకర్తలు, అభిమానులు, బి వి జి టీం పాల్గొన్నారు.

# తిరుపతిలో జరిగిన వైఎస్ఆర్ కాంగ్రెస్ రీజియన్ పార్టీ సన్నాహక సమావేశంలో పాల్గొన్న బుసినే విరుపాక్షి.



ఆలూరు జనవరి 29 వాస్తవ తెలంగాణ న్యూస్: తిరుపతి పి ఎల్ ఆర్ కన్వెన్షన్ హాల్లో సోమవారం జరిగిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాయలసీమ రీజియన్ సన్నాహక సమావేశంలో రీజినల్ కోఆర్డినేటర్స్ మంత్రి పెద్దిరెడ్డి, రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు, ఈ సన్నాహక సమావేశం లో రీజియన్ పరిధిలో ఉన్న,శాసనసభ సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జులు, ఆలూరు నియోజకవర్గ నుండి విరుపాక్షి పాల్గొన్నారు .ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వచ్చే2024 సార్వత్రిక ఎన్నికల్లో దుష్ట చతుష్టయం పై యుద్దానికి సిద్దంగా ఉండాలని, పార్టీ క్యాడరును సిద్ధం చేయాలని తెలపడం జరిగింది. రాబోయే 70 రోజుల కాలంలో దుష్ట చతుష్టయం (చంద్రబాబు పవన్ కళ్యాణ్ బిజెపి, కాంగ్రెస్) ని ఎదుర్కోవాలని అన్నారు. రాయలసీమ రీజియన్ పరిధిలో జరిగే జగనన్న సిద్ధం బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది ప్రతి ఒక్కరూ నిత్యం ప్రజల్లో ఉండి ప్రతిపక్షాల అబద్ధాలను, దుష్ప్రచారాలను, తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా రాబోయే ఎన్నికలలో వైఎస్ఆర్సిపి విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ప్రతి గ్రామము తిరిగి గ్రామాలలో ఉన్న వర్గాలను ఐక్యం చేసుకొని తిరిగి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసే విధంగా పట్టుదలతో పని చేయాలని నాయకులు సమావేశానికి హాజరైన వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనేకమంది వైసీపీ నాయకులు, నియోజకవర్గాల ఇన్చార్జులు శా-సనసభ్యులు పాల్గొన్నారు

# క్యాన్సర్ చికిత్సకు చేయూత



లింగపాలెం వాస్తవ తెలంగాణ న్యూస్ : ఏలూరు జిల్లా లింగపాలెం మండలం బోగోలు గ్రామపంచాయతీకి చెందిన నత్త. రాజేష్ %డ% సుమలత వారి బాబుకి క్యాన్సర్ చికిత్స నిమిత్తం (చెన్నైలోనే ఆడియార్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు) చికిత్స నిమిత్తం 20000 ఆర్థిక సహాయం అందించిన మైత్రి డెవలపర్స్ అధినేత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి వి ఎస్ రెడ్డి. లింగపాలెం, చింతలపూడి మండలాలలో మంచినీరు కొరత ఉన్న గ్రామాలలో బివిఎస్ రెడ్డి సొంత నిధులతో వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం, అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు ఆర్థిక సహాయం అందించడం, పేదలకు అండగా వివిధ సహాయ కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీ-యమని పలువురు బివిఎస్ రెడ్డిని అభినందిస్తున్నారు.

# మొలగవల్లిలో అక్రమంగా గడ్డివాములో దాచిన కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకున్న ఆలూరు ఎస్ ఐ ఓబులేసు.



ఆలూరు జనవరి 29 వాస్తవ తెలంగాణ న్యూస్:-ఆలూరు మండలం పరిధిలోని మొలగవల్లి గ్రామంలో అక్రమంగా కర్ణాటక మద్యం పెట్టెలను గ్రామ శివారులో గడ్డివాము దొడ్డిలో నిల్వ ఉంచారని పోలీసులకు సమాచారంతో రావడంతో పోలీసులు సోదా చేయగా 11 బాక్సుల (టెట్రా ప్యాకెట్లు 90 ఎం.ఎల్) దొరికాయని నిందితుడు పరారి లో ఉన్నాడని ఎస్సై ఓబులేసు తెలిపారు. నిందితుడిపై కేసు నమోదుచేసి నిందితున్ని త్వరలో పట్టుకుంటామని ఎస్సై తెలిపారు. సహకరించిన పోలీసులను అభినందించారు. అక్రమంగా కర్ణాటక మద్యాన్ని ఎవరైనా అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమంగా అమ్మే వారి సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోపియంగా ఉంచుతామని తెలిపారు.

# పేద ప్రజలకు అండగా ఉంటా, న్యాయపరంగా పోరాటం చేస్తా భయాందోళన చెందాల్సిన అవసరం లేదు : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి: వినాయక నగర్ డివిజన్ తారకరామా నగర్ , దినకర్ నగర్ ప్రాంతంలో గల రైల్వే ట్రాక్ పరిసర ప్రాంతాల్లో నివసించే పేద ప్రజల నివాసాలకు సంబంధించి రైల్వే శాఖ వారి నుండి నోటీసులు పంపగా పేద ప్రజలు స్థానిక కాలనీవాసులతో కలిసి పర్యటించి రైల్వే ట్రాక్ సమీపంలో గల ఇండ్ల నివాసాలను పరిశీలించి స్థానికుల సమస్యలు తెలుసుకుని భయాందోళనకు గురై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మీ తరపున న్యాయపోరాటం చేస్తానని మీకు అండగా నేనుంటానని భరోసా కలిగించిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఈ యొక్క కార్యక్రమంలో వినాయక నగర్ బి ఆర్ ఎస్ నాయకులు , సురేష్, శ్రీనివాస్, శేఖర్ గౌడ్, రావుల అంజయ్య, చిన్నా యాదవ్, సర్వేశ్ యాదవ్, సర్వే నరేష్, ఫరీద్, బాలకృష్ణ, ఉమేష్, గోపాల్, చందు, కాలనీవాసులు, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028